بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 11 సంచిక : 4

వార్షిక చందా 600/-రూ॥

22 జనవరి 2026 క్రీ, శ.  22 సులహ్ 1405 హి, శ.

02 షహబాన్ 1447 హి,ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## ఈ సంచికలో ...

■ ఆకాశ క్షీరము! ...... పేజి 2లో.

■ 03 అక్టోబర్ 2025 నాటి జుమా ప్రసంగం .. పేజి 3 లో.

■ 10 అక్టోబర్ 2025 నాటి జుమా ప్రసంగం .. పేజి 8 లో.

■ వర్తమాన ఖలీఫాల జుమా ప్రసంగాలు, ఉపన్యాసాల ప్రాధాన్యత ... పేజి 2 లో.

■ ప్రకటనలు........ వివిధ పేజిలో

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ الَّذِیۡنَ یُبَایِعُوۡنَکَ اِنَّمَا یُبَایِعُوۡنَ اللّٰہَ ؕ یَدُ اللّٰہِ فَوۡقَ اَیۡدِیۡہِمۡ ۚ فَمَنۡ نَّکَثَ فَاِنَّمَا یَنۡکُثُ عَلٰی نَفۡسِہٖ ۚ وَمَنۡ اَوۡفٰی بِمَا عٰھَدَ عَلَیۡہُ اللّٰہَ فَسَیُؤۡتِیۡہِ اَجۡرًا عَظِیۡمًا ﴿۱۱﴾

**అనువాదం:** నీతో విధేయతా ప్రతిజ్ఞ చేయువారు నిశ్చయముగా అల్లాహ్‌తోనే విధేయతా ప్రతిజ్ఞ చేయుదురు. వారి చేతిపై అల్లాహ్ చేయ్యి యున్నది. ఎవడేని ప్రతిజ్ఞ భంగము చేసినచో అతడు తమ లాభమునకు విరుద్ధముగనే ప్రతిజ్ఞ భంగము చేయును. అల్లాహ్‌తో చేసిన ప్రతిజ్ఞను పూర్తి చేసిన వారికి నిశ్చయముగా అతడు చాలా గొప్ప ప్రతి ఫలమును ప్రసాదించును. (ఫతహ్:11)

### *మహా ప్రవక్త (స) ప్రవచనాలు : సత్కార్యముతో పాటు దేవునికి భయపడుతూ ఉండాలి.*

عَنۡ عَائِشَۃَ رَضِیَ اللّٰہُ عَنۡہَا اَنَّہَا قَالَتۡ یَا رَسُوۡلَ اللّٰہِ فِیۡ ہٰذِہِ الۡاٰیَۃِ الَّذِیۡنَ یُؤۡتُوۡنَ مَا آتَوۡا وَقُلُوۡبُہُمۡ وَجِلَۃٌ اَنَّہُمۡ اِلٰی رَبِّہِمۡ رَاجِعُوۡنَ (سورۃ المؤمنون ۶۱) یَا رَسُوۡلَ اللّٰہِ ھُوَ الَّذِیۡ یَسۡرِقُ وَیَزۡنِیۡ وَیَشۡرَبُ الۡخَمۡرَ وَھُوَ یَخَافُ اللّٰہَ قَالَ لَا یَا بِنۡتَ اَبِیۡ بَکۡرٍ یَا بِنۡتَ الصِّدِّیۡقِ وَلٰکِنَّہُ الَّذِیۡ یُصَلِّیۡ وَیَصُوۡمُ وَیَتَصَدَّقُ وَھُوَ یَخَافُ اللّٰہَ عَزَّ وَجَلَّ

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఇలా ఉల్లేఖించారు: వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను " ఓ దైవ ప్రవక్తా! **వల్లజీన యూతూన మా ఆతౌ వ ఖులూబుహుం వజిలతున్** (మోమినూన్:62) అనగా మానవుడు తనకు ఇష్టమొచ్చినట్లు అనగా దొంగతనం, వ్యభిచారం, మధ్యపానం సేవించడం వంటివి చేస్తూ కూడ దేవుని భయపడుతూ ఉండాలి" అనియేనా ఈ సూక్తి యొక్క అర్థం అని అడుగగా, అందుకు ప్రవక్త (స) " ఓ అబూబకర్ కుమార్తే, ఓ సిద్దీఖ్ కుమార్తే, కాదు, దాని అర్థం అది కాదు, దాని అర్థమేమనగా మానవుడు సత్కార్యములు అనగా నమాజ్‌లు చదువుతూ, ఉపవాసాన్ని పాటిస్తూ, దానధర్మాలు చేస్తూ ఉండాలి, ఆపై దేవునికి కూడ భయపడుతూ ఉండాలి " అని తెలిపారు. ■ ■ ■ **(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పేజి 296-297, ఉల్లేఖులు: హజ్రత్ ఆయిషా రజి, హదీస్ సంఖ్య 25777, ప్రచురణ ఆలముల్ కుతుబ్ బీరూట్, 1998)**

# స్వచ్ఛమైన విజ్ఞానం దైవభీతిని పెంపొంది స్తుంది.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "విజ్ఞానం వలనే దైవభీతి, దైవభక్తి పెంపొందుతాయి. ఈ విషయాన్ని అల్లాహ్ తాలాయే స్వయముగా ఇలా తెలిపాడు. **ఇన్నమా యక్షల్లాహ మిన్ ఇబాదిహిల్ ఉలమాఊ** (ఫాతిర్:29) అనగా విజ్ఞానవంతులే అల్లాహ్‌కు భయపడుతుంటారు. దీని ద్వార స్పష్టముగా తెలియున దేమనగా, స్వచ్ఛమైన విజ్ఞానం దైవభీతిని పెంపొంది స్తుంది. అల్లాహ్ తాలా విజ్ఞానంను దైవభీతితో అనుసంధానం చేశాడు. కావున సంపూర్ణ విజ్ఞానంను కల్గియున్న వ్యక్తి తప్పకుండ దైవభీతిని కల్గియుంటాడు." మరల ఇలా తెలిపారు. "విజ్ఞానం అనగా నా దృష్టిలో కేవలం ఖుర్ఆన్ బోధనల పరిజ్ఞానం మాత్రమే. అంతేగాని తత్వజ్ఞానం, సామాన్యశాస్త్రం వంటి ఇతర శాస్త్రాలకు చెందిన పరిజ్ఞానం ఏ మాత్రం కాదు. ఎందుకనగా వాటి అభ్యాసానికి దైవభీతి, సద్గుణం అసలు నిబంధనలే కావు. ఒక దుష్టుడు, ఒక దుర్మార్గుడు కూడ వాటిని నేర్చుకోవచ్చును. అదే విధముగా ఒక ధార్మికుడు కూడ. కాని ఖుర్ఆన్ విజ్ఞానం నిష్టాపరుడికి, ధార్మికుడికి కాకుండా మరే ఇతర వ్యక్తులకు అనుగ్రహించడబడదు. అందుకే ఇచట విజ్ఞానం అనగా కేవలం ఖుర్ఆన్ బోధనల పరిజ్ఞానం మాత్రమే. వాటి వలనే దైవభీతి, దైవభక్తి రెండు పెంపొందుతాయి." (మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 599, ముద్రణ:2003, రబ్వా ప్రచురణ)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "విజ్ఞానవంతుడు (ఆలిమ్) అనే పదాన్ని చూసి మోసపోకూడదు. అల్లాహ్‌కు భయపడువాడే అసలైన విజ్ఞానవంతుడు. **ఇన్నమా యక్షల్లాహ మిన్ ఇబాదిహిల్ ఉలమాఊ** (ఫాతిర్:29) అనగా నిశ్చయముగా అల్లాహ్ ప్రాణులలో విజ్ఞానవంతులే అల్లాహ్‌కు భయపడు తుంటారు. వారు స్వయముగా అల్లాహ్ తాలాతో ఒక విధమైన విద్యను, విజ్ఞానంను నేర్చుకొను స్థాయి మేరకు తమలో దైవభీతి, దైవభక్తిని కల్గియుంటారు. అతని నుండే అనుగ్రహాన్ని పొందుతారు. ఈ స్థాయి, ఈ స్థానం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణంగా అనుసరించడం, మనస్పూర్తిగా అభిమానించడం వలనే లభిస్తాయి. నిజం చెప్పదలచినచో మానవుడు పూర్తి స్థాయిలో ప్రవక్త (స) వలే పరివర్తనం చెందవలెను." (మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 433-434, రబ్వా 2003)

# అల్లాహ్ ప్రాణుల పట్ల కరుణా ప్రపూర్ణతో వ్యవహరించడం

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు అర్రాద్ అధ్యాయపు 22 వ సూక్తి **వల్లజీన యసిలూన మా అమరల్లాహు బిహీ అన్‌యూసల వ యక్షౌన రబ్బహుం వ యఖాఫూన సూఅల్ హిసాబ్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

భీతి అనే పదంలోనే దేనిని గురించి భయ పెట్టడం జరిగిందో, దానిని గూర్చిన సంపూర్ణ భావం దాగి యున్నది. ఒక విధముగా చెప్పదలచినచో దేనిని గురించి భయ పెట్టడం జరిగిందో, అట్టి భయపెట్టు వస్తువు యొక్క పూర్తి అవగాహన తెలిసిన సమయంలోనే భీతి అనే పదాన్ని ఉచ్చరించడం జరుగుతుంది. ఆ భీతి అనేది కేవలం నష్టం లేదా బాధ వలన కల్గునది కాకుండా, ఆ వస్తువు ఎంతో ఉన్నతమైనది, వైభవంతమైనది అనే గట్టి నమ్మకాన్ని మానవుడు కల్గియున్నప్పుడు మరియు అదే విధముగా ఏదేని ఆలసత్వం వలన ఆ వస్తువును కోల్పోతాము అనే కారణంతో ఏర్పడవలెను. ఈ కోణంలో చూసినప్పుడు దైవభీతి యొక్క అర్థమేమనగా, అల్లాహ్ అనుబంధ స్థాయిని మానవుడు తెలుసుకున్నప్పుడు, ఆస్థాయియే మానవునికి నిజమైన ప్రశాంతతను (7వ పేజిలో )

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:

# ఆకాశ క్షీరము!

అల్లాహ్ తాలా సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు దైవవాణి ద్వార ఇలా తెలిపాడు:

**" ఆకాశం నుండి చాలా పాలు పంపించబడుతున్నాయి వాటిని భద్రపర్చుము"**

హుజూర్ అలైహిస్సలాం ఈ దైవవాణిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు. అనగా వాస్తవికతలు మరియు ఆంతర్యములు. స్వప్నాల భావంలో పాలను విద్య మరియు పరిజ్ఞానంతో పోల్చడం జరిగింది. అదే విధముగా స్వచ్ఛ స్వభావంను కూడ పాలతో పోల్చుతారు. మేఅరాజ్‌కు చెందిన దివ్య స్వప్నంలో హజ్రత్ జిబ్రాయీల్ ప్రవక్త (స)కు మూడు పాత్రలను ఇవ్వడం జరిగిందని పేర్కొనడం జరిగింది. వాటిలో ఒక పాత్ర నీటితో, రెండవది పాలతో, మూడవది మద్యంతో నిండి యున్నాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాల పాత్రను తీసుకొని పాలను త్రాగారు. అప్పుడు జిబ్రాయీల్ (అ) " మీరు స్వచ్ఛ స్వభావంను పొందారు " అని విన్నవించుకోవడం జరిగింది.

**(ఇబ్నే జరీర్, కథకుడు: అనస్ బిన్ మాలిక్ రజి, ఆధారం: తఫ్సీరే కబీర్, తఫ్సీర్ బనీ ఇస్రాయీల్ అధ్యాయం)**

ఇట్టి ఆధ్యాత్మిక పాలను అల్లాహ్ తాలా కరుణ అనే పదంతో కూడ ఉచ్చరించాడు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ఈ దైవవాణి అవతరించింది.

يَا اَحْمَدُ فَاضلت الرَّحْمَة علٰى شَفَتَيْكَ كَلَامُ

اَفْصِحتُ مِنْ لَّدُنْ رَبٍّ كَرِيْم (تذکرہ صفحہ 558)

అనగా ఓ అహ్మద్ ! అల్లాహ్ తాలా నీ పెదాలపై కరుణను కొనసాగించాడు. నీ రచనలకు అల్లాహ్ వైపు నుండి విపులీకత అనుగ్రహించబడింది. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ ఆకర్శణీయమైన రచన " జారురతుల్ ఇమాం"లో వర్తమాన ఇమాం శక్తినిగూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దైవజ్ఞానంలో వారికి నేర్పును అనుగ్రహించడం జరుగుతుంది. వారి కాలంలో ఖుర్‌ఆన్ విజ్ఞాన ఆంతర్యముల అవగాహనలో మరియు మహత్తరమైన వికాసంలో, వైభవాన్ని చాటి చెప్పడంలో వారికి సమానంగా మరెవరు కూడ ఉండరు. మరల ఇలా తెలిపారు. కోడి గ్రుడ్లపై పొదిగి తన రెక్కల చాటున పిల్లలను బయటికి తీస్తున్నట్లుగా, ఆ తరువాత తన పిల్లలను మరల తన రెక్కల క్రింద దాచిపెడుతూ తన నైపుణ్యతను ఇమిడింప జేస్తున్నట్లుగా వారు కూడ తన ఆధ్యాత్మిక విజ్ఞానంతో ధార్మిక ఆసక్తిగలవారిని విద్యవంతులుగా తీర్చిదిద్దుతారు. ఆపై నమ్మకం మరియు పరిజ్ఞానంలో పెంపొందేలా చేస్తారు. **(జారురతుల్ ఇమాం పంక్తుల సారాంశం)**

ప్రియపాఠకులారా! ఈ ఉపదేశం ద్వార నేటి కాలంలో ప్రవక్తృత్వ విధానంలో కొనసాగుచున్న ఖిలాఫత్ ఉపదేశాలు మరియు ఆదేశాలకు ఎంతటి ప్రాధాన్యత, ఎంతటి విలువ ఉంటుందో అర్థం చేసుకోవచ్చును. కావున ఈ ఆధ్యాత్మిక పాలు ఎప్పుడు అందుబాటులోకి వచ్చిన, వర్తమాన ఖలీఫాల పెదాల నుండి ఎప్పుడు పదాల రూపంలో జాలువారిన మొట్టమొదట వాటిని శ్రద్ధగా ఆలకించడం, అందుకు అనుగుణముగా ఆచరించడం మనపై ఎంతటి తప్పనిసరియో కూడ అర్థమవుతుంది. బదర్ పత్రిక ద్వారా ఆ ఉపదేశాలు చేరుకోవచ్చును, ఎంటిఏ ద్వారా ఆ ఉపదేశాలు అందవచ్చును. వాటిని వెంటనే వినడం గౌరవప్రదం. శ్రద్ధగా ఆలకించడం, ఆపై వాటికి అనుగుణముగా ఆచరించుటకు భాగ్యం లభించాలని దుఆ చేసుకోవలెను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు ఒకానొక సందర్భములో ఇలా తెలిపారు:

"ఖిలాఫత్ యొక్క అర్థమేమనగా, వర్తమాన ఖలీఫా నోటి నుండి ఏదేని పదం వెలువడినచో, ఆ సమయంలో అన్ని రకాల స్కీంలను, అన్ని రకాల ప్రణాళికలను, అన్ని రకాల వ్యూహాలను ప్రక్కనపడవేసి, వర్తమాన ఖలీఫా నుండి వెలువడిన ఆదేశం నేటి స్కీం, ప్రణాళిక, వ్యూహం అని భావించాలి. ఈ స్ఫూర్తి జమాఅత్ సభ్యులలో జనించనంత వరకు జుమా ప్రసంగాలన్నియు, స్కీంలున్నియు, ప్రణాళికలన్నియు వృధా అయిపోతాయి."

**(జుమా ప్రసంగం, 24 జనవరి 1936, అల్ ఫజల్ 31 జనవరి 1936)**

అల్ హందులిల్లాహ్! ఇట్టి ఆధ్యాత్మిక పాలు నేడు బదర్ పత్రిక రూపంలో ప్రతి వారం భారతదేశపు జమాఅత్ సభ్యుల ఇంటికి వారి వారి మాతృభాషలో చేరవేయడం జరుగుతుంది. ఇది ఒక ఆధ్యాత్మిక భోజనశాలను తలపిస్తుంది. ఇందులో ఖుర్‌ఆన్, హదీస్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలతో పాటు హజ్రత్ అమీరుల్ మోమినీన్ గారి స్వచ్ఛమైన జుమా ప్రసంగం కూడ ఉంటుంది. ఒకవేళ మీరు ఈ జుమా ప్రసంగాన్ని ఎంటిఏ ద్వార విన్నప్పటికి, లిఖిత పూర్వక ప్రసంగంను చదవడం, దానిని అర్థం చేసుకోవడం, ఇతరులకు అర్థమయ్యేలా చెప్పడం చాలా సులువుగా ఉంటుంది.

కావున ముబల్లిఘులు, ముఅల్లిములు, జమాఅత్ పదవి దారులు బాధ్యత ఏమిటనగా, వారు జమాఅత్ సభ్యులకు హజ్రత్ అమీరుల్ మోమినీన్ ప్రసంగాన్ని అర్థమయ్యేలా చెప్పవలెను. ఇందుకు వారు ముందుగా స్వయముగా ఇట్టి ప్రచురిత ప్రసంగాన్ని తప్పకుండా శ్రద్ధగా చదవవలసి ఉంటుంది. ఆ తరువాత అర్థం చేసుకోవాలి. అప్పుడు ఇతరులకు అర్థమయ్యేలా వివరించాలి. బదర్ పత్రికలో హజ్రత్ అమీరుల్ మోమినీన్ గారి ప్రసంగాన్ని వివిధ రకాలుగా అర్థమయ్యేలా ప్రచురించడం జరుగుతుంది. జుమా ప్రసంగం, ప్రసంగపు సారంశం, ప్రశ్నోత్తరాల రూపంలో ప్రసంగం, ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడే సమావేశాలు, వాటిలో కూడ అనేక అంశాలకు చెందిన ప్రశ్నలు, సమాధానాలు ప్రచురించబడుతాయి.

కావున మనం ఇట్టి ఖజానకు తగిన విలువను ఇవ్వవలెను. ఇమం మహ్దీ పంచిపెట్టునట్టి ఇట్టి సంపదను స్వీకరించువారము కావలెను. అంతేగాని "వయఫీజుల్ మాల హత్తా లా యఖ్‌బిలహు అహదున్ (ఇబ్నే మాజ) అనగా వారు సంపదను పంచిపెట్టుదురు కాని, ప్రజలు స్వీకరించుటకు సిద్ధముగా ఉండరు " అనబడే కృతజ్ఞత రహితులలో చేరకూడదు.

కావున ప్రత్యేకించి ముబల్లిఘులు, ముఅల్లిములు, జమాఅత్ పదవిదారులు, జీవిత సమర్పితులు ఈ అనుగ్రహాన్ని గౌరవించాలి. ముందుగా అర్థం చేసుకోవాలి, ఇతరులకు అర్థమయ్యేలా వివరించుటకు ప్రయత్నించాలి. శిక్షణ మరియు ప్రచార కార్యక్రమాలకు ఈ పత్రిక నుండి ప్రయోజనం పొందవలెను.

అల్లాహ్ ఇట్టి భాగ్యమును కల్గించుగాకా!. ❁ ❁ ❁

---

**(గత సంచిక తరువాత)**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ముబల్లిఘీన్, మోఅల్లిమీన్ మరియు పదవి దారులను ఉద్దేశించి తమ జుమా ప్రసంగాలలో మరియు ఉపన్యాసాలలో పదే పదే ఇలా తెలిపారు.

"హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జుమా ప్రసంగాలను, ఉపన్యాసాలను ముబల్లిఘీన్‌లు, ముఅల్లిమీన్‌లు, పదవి దారులు పదే పదే జమాఅత్ సభ్యుల ముందు చదివి వినిపించవలెను." మరల ఇలా తెలిపారు.

"కొంత మంది మురబ్బీలు ఎంతో గొప్పగా ఈ బాధ్యతను నెరవేస్తున్నారు. నా జుమా ప్రసంగాల సారాంశాన్ని కూడ తయారు చేస్తున్నారు. ఆ తరువాత తమ బోధనలలో, సమావేశాలలో, వారం రోజుల పాటు ఎందో ఒక అంశంను గూర్చి ప్రజలకు తెలియజేస్తూనే ఉంటారు. ఫలితముగా జమాఅత్ సభ్యులపై కూడ మంచి ప్రభావం పడుతుంది. ఫలితముగా చాల మంది, మా ధార్మిక పరిజ్ఞానం పేరిగింది. ఫలాన పనిని పూర్తి చేసే సరైన విధానం మాకు తెలిసింది. మా అలసత్వం దూరమైపోయింది అని నాకు తెలియజేస్తుంటారు. కాని కొంత మంది పదవి దారులు, ఇతర బాధ్యులు మేము మా బోధనలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఉపదేశాలను వినిపించాము, ప్రజలు ఖలీఫా గారి ప్రసంగాన్ని వింటున్నారు. కావున పదే పదే వ్యక్తి గతంగా, ఇతర సమావేశాలలో మరల వాటిని ప్రస్తావించవలసిన అవసరం లేదు, గుర్తు చేయవలసిన అవసరం లేదు అని కూర్చుంటారు. ఇది చాలా పొరపాటు. అంతేగాకుండా ఖలీఫా గారి ప్రసంగం ద్వారనే వారిలో ఎలాంటి చలనం కనిపించడం లేదు, మనం చెబుతే వారికి ఎక్కడి నుండి చలనం వస్తుంది అని కూడ ఆలోచిస్తుంటారు. ఇది కూడ పొరపాటే. గుర్తు చేయడం తప్పనిసరి. ... పైగ సహాయ సహకారాలు కూడ చాలా ముఖ్యం. అందువలన పదవి దారులు బలహీన ప్రజలకు తోడుగా నిలబడాలి. కొందరు స్వయముగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. కొందరు మేము రెండు సార్లు , మూడు సార్లు ప్రసంగాన్ని వింటేనే మాకు అర్థం అవుతుంది అని లేఖలు వ్రాస్తుంటారు. కాని ప్రతి ఒక్కరు స్వయముగా శ్రద్ధను కనబర్చలేరు. అందుకే ధార్మిక సేవల కొరకు తమను తాము అంకింతం చేసుకున్నవారు. బాధ్యత కల్గినవారు బలహీనులకు తోడుగ నిలబడవలెను. ఇందుకోసం వారు తప్పకుండా ప్రయత్నించవలెను."

**(జుమా ప్రసంగం 30 జనవరి 2015)**

అదే విధముగా మరొక సందర్భములో హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు:

"హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిను ఆధారం చేసుకొని నేను గతంలో కూడ ఒకసారి ఈ విషయాన్ని తెలిపాను. జమాఅత్ సభ్యులు ఖిలాఫత్‌తో ఏ స్థాయి మేరకు ముడిపడి ఉండవలెనో అట్టి స్థాయి మేరకు ముడిపడి ఉండడం లేదు. ఇప్పుడు నేను గుర్తు చేసిన తరువాత, జల్సాలో, ఈ అంశంను గూర్చి ఉపన్యాసాలు చేయడం ప్రారంభించారు. కాని వర్తమాన ఖలీఫా మాటలను వినాలి, అందుకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించాలి, ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకోవాలి అనే విషయాలను తప్పకుండా అలవర్చుకునేలా చేయాలి. ఈ వాస్తవాన్ని అర్థం చేసుకున్న వారి పరిస్థితులు కూడ అసాధారణమైన స్థాయిలో మారిపోయాయి. ... ఇలాంటి వారి బాధ్యత ఏమిటనగా, నిఖా సమయంలో వెదజల్లిన ఎండు ఖర్జూరముల కొరకు తమ కొంగును పర్చుకున్నట్లుగా (కొన్ని ప్రాంతాలలో నిఖా సమయంలో ఎండు ఖర్జూర పండ్లను పంచిపెట్టు ఆచారం కొనసాగుతున్నది. ఆ సమయంలో కొందరు అట్టి ఖర్జూర పండ్లకోసం తమ కొంగును, దోసిల్లను ముందుకు చాపి పట్టుకుంటారు. అప్పుడు అవి వారికొంగులో, దొసిల్లలో పడిపోతాయి) జమాఅత్ సంస్కరణ కోసం వర్తమాన ఖలీఫా ఏదేని విషయాన్ని తెల్పినప్పుడు అదే విధముగా, అంతే ఉత్సాహంతో ఆ విషయాలను జమాఅత్ సభ్యుల ముందు పదే పదే వినిపిస్తూ ఉండాలి. మంద బుద్ధిగల వ్యక్తులు కూడ అర్థం చేసుకునే వరకు, ధార్మిక మార్గంపై సరైన విధముగా నడుచుకునే వరకు అలా గుర్తు చేస్తూ ఉండాలి. "

**(జుమా ప్రసంగం 29 మే 2015)**

# జుమా ప్రసంగము

**హునైన్ యుద్ధం తర్వాత లభించిన యుద్ధ సంపద, దాని పంపిణీగురించి ప్రస్తావన జరుగుతుండెను. ఈ విషయంలో మరిన్ని సంఘటనలు ఈ విధంగా వివరించ బడ్డాయి. హునైన్ విజయం తర్వాత, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపద నంతటినీ జి'రానాఅనే ప్రదేశంలో పోగు చేయాలని ఆదేశించారు. ఈ ఆదేశం ఇచ్చి, ప్రవక్త (స) తాయిఫ్ వైపు వెళ్లారు.**

---

ప్రవక్త (స) ఇలా అన్నారు: "నేను చాలా రోజులు మీ కోసం ఎదురుచూశాను, కానీ మీరు ఇక రారని నాకు నమ్మకం కలిగింది. ఇప్పుడు మీరు చూస్తున్నట్లుగా, ఖైదీలలో నా వద్ద చాలా తక్కువ మంది మాత్రమే మిగిలారు, మిగిలిన వారంతా పంపిణీ అయ్యారు.

---

ఈ యుద్ధ ఖైదీలలో షైమా అనే ఒక మహిళ కూడా ఉన్నది. ఇది ఆమె బిరుదు. ఆమె అసలు పేరు హుజాఫా. షైమా బందీ అయినప్పుడు, పట్టుకున్న వారితో, "నేను మీ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క పెంపకపు సోదరిని" అని చెప్పింది. కానీ అనుచరులు నమ్మలేదు.అన్సారులకు చెందిన ఒక బృందం ఆమెను పట్టుకుని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో ప్రవేశ పెట్టింది.

---

హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో ఇలా విన్నవించారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! అజ్ఞాన కాలంలో నేను మస్జిద్ హరామ్‌లో ఒక రోజు ఇతికాఫ్ (ధ్యానం) చేస్తానని మొక్కుకున్నాను. దీనిపై మీ ఆదేశం ఏమిటి?" మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "మీరు వెళ్లి, మీ మొక్కుబడిని నెరవేర్చండి" అని అన్నారు. దీంతో హజ్రత్ ఉమర్ వెళ్లి, తన మొక్కుబడిని పూర్తి చేశారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 అక్టోబర్ 2025, ( 03 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హునైన్ యుద్ధం తర్వాత లభించిన యుద్ధ సంపద, దాని పంపిణీగురించి ప్రస్తావన జరుగుతుండెను. ఈ విషయంలో మరిన్ని సంఘటనలు ఈ విధంగా వివరించ బడ్డాయి. హునైన్ విజయం తర్వాత, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపద నంతటినీ జి'రానాఅనే ప్రదేశంలో పోగు చేయాలని ఆదేశించారు. ఈ ఆదేశం ఇచ్చి, ప్రవక్త (స) తాయిఫ్ వైపు వెళ్లారు. సుమారు ఒక నెల తర్వాత, తాయిఫ్ నుండి తిరిగి జి'రానాకు వచ్చారు. అక్కడికి చేరుకున్న తర్వాత కూడా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదను వెంటనే పంచలేదు, కొన్ని రోజులు వేచిచూశారు. బనూ హవాజిన్ తెగ వారు పశ్చాత్తాపపడి తిరిగి వస్తారేమో, అప్పుడు వారి కుటుంబాలు, సంపద మరియు పశువులు వారికి తిరిగి ఇచ్చేయవచ్చనే ఉద్దేశ్యంతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పదమూడు, పద్నాలుగు రోజుల వరకు వేచి ఉన్నారని కొందరు చెబుతారు. ఒకవైపు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం ఎదురుచూస్తూ ఉండగా, మరోవైపు బనూ హవాజిన్ వారు తాము వెళ్లడం ప్రయోజనకరంగా ఉంటుందా లేదా అనే సందిగ్ధంలో పడ్డారు. చివరకు, అంతగా వేచి చూసిన తర్వాత, ఆ ప్రజలు రావడం లేదని నిర్ధారించుకొని, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదను, ఖైదీలను పంపిణీ చేసారు. ఈ పంపిణీ పూర్తయిన తర్వాత, బనూ హవాజిన్ తెగకు చెందిన పద్నాలుగు మంది గౌరవనీయ వ్యక్తులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరయ్యారు. వీరు అప్పటికే ఇస్లాం స్వీకరించి ఉన్నారు. తమ తెగ మొత్తం కూడా ఇస్లాం స్వీకరించిందని వారు తెలియజేశారు. ఆ తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ పట్ల దయ చూపాలని అభ్యర్థిస్తూ, "ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము గౌరవనీయమైన కుటుంబానికి చెందిన వారం. మేము ఎదుర్కొంటున్న కష్టము, బాధలు మీకు తెలియనివి కావు. మీరు మాపై ఉపకారం చేయండి, అల్లాహ్ మీపై ఉపకారం చేస్తాడు" అని విన్నవించారు. ఈ బృందానికి నాయకుడు అబూ సురత్ జుహైర్ బిన్ జర్వల్. అతను మంచి వక్త మరియు కవి కూడా. అతను ఎంతో మృదువుగా, హృదయాన్ని కదిలించే రీతిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు దయ కోసం విజ్ఞప్తి చేస్తూ ఇలా అన్నాడు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! ఈ పట్టుబడిన వారిలో మీఅత్తలు (మేనత్తలు), మీపినతల్లులు (మేనమామల భార్యలు) మరియు మీకు పోషణఇచ్చి, తినిపించిన మీతోబుట్టువులుకూడా ఉన్నారు."అతను ఈ విధంగా ఎందుకు చెప్పాడంటే, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన చిన్నతనంలో బనూ సఅద్ తెగలో పాలు తాగి, పెరిగారు. ప్రవక్త (స)ను పెంచిన తల్లిదండ్రులు బనూ సఅద్ తెగకు చెందిన వారు, అది బనూ హవాజిన్ లోని ఒక శాఖ.ఆ తర్వాత అతను ఇలా అన్నాడు: "పాలు ఇచ్చిన ఈ ఉపకారం మేము ఘస్సానీ రాజు అయిన హారిస్ బిన్ అబీ షమర్ లేదా ఇరాక్ రాజు అయిన నౌమాన్ బిన్ ముంజిర్ పై చేసి, మాకు ఈ విధమైన కష్టం వచ్చి ఉంటే, వారు కూడా మాపై దయచూపే వారు. మీరు అయితే, అందరికన్నా ఎక్కువ దయగలవారు మరియు దాతృత్వానికి అధిపతి." దీని తరువాత, అతను ప్రవక్త స.అ.స.కు ప్రశంసలతో కూడిన ఒక కవితను కూడా చదివి వినిపించాడు.ఈ బృందంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పెంచిన పినతండ్రి కూడా ఉండెను. ఆయన కూడా ఇలాంటి కలగలిసిన భావోద్వేగాలతో ప్రసంగిస్తూ, "మీరు చిన్నతనంలో మా వద్ద ఉన్నప్పుడు నేను మిమ్మల్ని చూశాము, అప్పుడు మీరు చాలామంచివారు. ఆ తరువాత, మీ యవ్వనంలో మిమ్మల్ని చూసే అదృష్టం నాకు లభించింది. యవ్వనంలో కూడా, మీకంటే మంచి స్వభావం, ఉత్తమ మనస్సుగల వ్యక్తి ఎవరూ లేకుండెను. మీరుసాక్షాత్తు దయ, మేలు, దాతృత్వపు నది వంటివారు. మేము మీ స్వంత కుటుంబానికి చెందిన వారం, కాబట్టి మాపై ఉపకారం చేయండి. అల్లాహ్ ఈ ఉపకారానికి మీకు తప్పకుండా ప్రతిఫలం ఇస్తాడు" అని అన్నారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి దుఃఖ భరితమైన విన్నపాలను ఆలకించారు. వారి అభ్యర్థనను తిరస్కరించకుండా, ప్రవక్త (స) ఇలా అన్నారు: "నేను చాలా రోజులు మీ కోసం ఎదురుచూశాను, కానీ మీరు ఇక రారని నాకు నమ్మకం కలిగింది. ఇప్పుడు మీరు చూస్తున్నట్లుగా, ఖైదీలలో నా వద్ద చాలా తక్కువ మంది మాత్రమే మిగిలారు, మిగిలిన వారంతా పంపిణీ అయ్యారు. నా దృష్టిలో అత్యంత నిజమైన విషయమే అత్యంత ఇష్టమైనది. కాబట్టి, మీరు ఇప్పుడు రెండు వస్తువులలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు. ఖైదీలైన స్త్రీ పురుషులనా లేక ధన సంపదనా? వీటిలో దేన్ని తీసుకుంటారో తీసుకోవచ్చు.

నేను చాలా ఎదురుచూశాను, రెండూ ఇచ్చేయాలని అనుకున్నాను."బనూ హవాజిన్ బృందం పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని, "మేము మాఖైదీలను, అంటే మా స్త్రీ పురుషులను తిరిగి తీసుకోవాలని కోరుకుంటున్నాము" అని విన్నవించారు. దానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నాకు, బనూ అబ్దుల్ ముత్తలిబ్ వాటాలో వచ్చిన ఖైదీలు అయితే మీకు చెందినవారే కాగా నేను వారిని విడుదల చేస్తున్నాను, మీకు తిరిగి ఇచ్చేస్తున్నాను. ఇతర ఖైదీల గురించి నేను మిగతా ముస్లింలతో మాట్లాడతాను, ఎందుకంటే వారికి నేను ఇప్పటికే ఇచ్చేశాను."దీనితో పాటు, ఆ బృందానికి ప్రవక్త (స) ఒక పరిష్కారాన్ని కూడా సూచించారు. "మీరు జుహర్ నమాజ్ తర్వాత ప్రజల ముందు నిలబడి, 'మా పిల్లలను, మా స్త్రీలను వదిలివేయాలని ముస్లిముల కోసం అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మా సిఫారసు దారుగా చేసుకుంటున్నాము, అనగా ముస్లిముల ద్వారా అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో సిఫారసు చేయిస్తున్నామని చెప్పండి." అంతేకాకుండా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా కూడా చెప్పారు: "ముస్లింల ముందు మీరు ఇస్లాం స్వీకరించినట్లు తెలియ జేయండి, 'మేము మీ సోదరులము' అని చెప్పండి. అప్పుడు నేను ప్రజలతో మీ తరపున సిఫారసు చేస్తాను."

ఖైదీలను విడుదల చేయడానికి స్వయంగా ఒక మార్గాన్ని నేర్పి, సాధారణ ముస్లిముల ఆత్మ గౌరవాన్ని గౌరవించడం, హవాజిన్ తెగ వారిని కూడా గౌరవించడం అనేది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి దాతృత్వం, ఔదార్యానికి చక్కటి ఉదాహరణ. ఎందుకంటే, ఆ ఖైదీలు అప్పటికి ముస్లిముల ఆస్తిగా మారిపోయారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన విధంగానే, ఆ బృందంలోని వారు జుహర్ నమాజ్ తర్వాత నిలబడి విన్నవించుకున్నారు.

బుఖారీ ఉల్లేఖనం ప్రకారం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "మీ సోదరులు పశ్చాత్తాప పడి మీ వద్దకు వచ్చారు. నేను వారి ఖైదీలను వారికి తిరిగి ఇవ్వాలను కుంటున్నాను. ఎవరైతే తమ సంతోషంతో అలా చేయాలనుకుంటారో, వారు చేయవచ్చు. ఎవరైనా ఖైదీకి బదులుగా నష్టపరిహారం తీసుకోవాలనుకుంటే, వారికి ముందుగా లభించిన యుద్ధ సంపద మొదటి దశలో పంపిణీ అయిన దాని నుండి నేను వారి హక్కును తిరిగి చెల్లిస్తాను."దీనితో పాటు, ప్రవక్త (స) తన, తన కుటుంబం అంటే బనూ

అబ్దుల్ ముత్తలిబ్ వాటాలోని ఖైదీలను తిరిగి ఇచ్చేస్తున్నట్లు కూడా ప్రకటించారు.

అనుచరులు తమ ప్రాణాలకంటే, తమ భార్యా బిడ్డల కంటే, తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ప్రవక్త స. అ. స. ను ప్రేమించేవారు. వారు వెంటనే, “ఓ అల్లాహ్ ప్రవక్తా!మీ సంతోషం కోసం, మేము సంతోషంగా మా వద్ద ఉన్న బనూ హవాజిన్ ఖైదీలను తిరిగి ఇచ్చేస్తాము” అని అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఈ ఉదార భావోద్వేగాన్ని చూసి చాలా సంతోషించారు. అయితే, అందరి సమ్మతి, సంతోషం తెలుసుకోవడం సరైనదని ప్రవక్త (స) భావించారు. అందుకే, ప్రవక్త (స) ఇలా అన్నారు: “మీలో ఎవరు అనుమతి ఇచ్చారో, ఎవరు ఇవ్వలేదో నాకు తెలియడం లేదు, ఎందుకంటే సాధారణ సమూహంలో అందరూ మాట్లాడుతున్నారు. అందుకే, మీరు తిరిగి వెళ్లండి. మీనాయకులు మరియు పర్యవేక్షకులు నా వద్దకు వచ్చి, మీ ప్రజల నిర్ణయాన్ని తెలియజేయాలి.” ప్రవక్త (స) ఆదేశం మేరకు, ప్రజలందరూ సంతోషంగా తమ ఖైదీలను తిరిగి ఇచ్చేస్తున్నట్లు తెలియ జేశారు. వారి నాయకులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో ఈ విషయాన్ని విన్నవించారు.

ఈ విధంగా, ఆశత్రు తెగపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఉపకారం జరిగింది. యుద్ధ ఖైదీలందరినీ ఎటువంటి ప్రతిఫలం లేకుండా తిరిగి ఇచ్చేశారు. అంతేకాకుండా, తన నిస్వార్థమైన, విధేయత గల, ప్రేమగల సహచరుల భావాలను కూడా గౌరవిస్తూ, ప్రవక్త (స) “ప్రతి ఖైదీకి బదులుగా ఆరు ఒంటెలు ఇవ్వబడతాయి” అని ప్రకటించారు. హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు) ప్రవక్త పట్ల ప్రేమ మరియు విధేయతకు ఇది ఒక ఉదాహరణ అని తెలిపారు. ఖైదీల విడుదల సమయంలో ఆయన అక్కడ లేరు. తిరిగి వచ్చినప్పుడు, ఖైదీలు సంతోషంతో ఉప్పొంగిపోవడం చూశారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరి ఖైదీలను విడుదల చేశారని తెలుసుకున్న వెంటనే, ఆయన మరింత విచారణచేయవలసిన అవసరం లేదని భావించి, వెంటనే తన కుమారుడితో ఇలా అన్నారు: “ఓ అబ్దుల్లాహ్! వెళ్లు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు బహుమతిగా ఇచ్చిన నా ఆ బానిస స్త్రీని విముక్తి చేయి.”

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ హవాజిన్ ఖైదీలను ఎటువంటి ప్రతిఫలం లేకుండా విడుదలచేయడమే కాకుండా, వారికి వస్త్రాలను కూడా బహూకరించారు. ప్రవక్త (స) నొక్కిచెబుతూ ఇలా అన్నారు:” ఫలా యఖ్రుజుల్ హుర్రు మిన్హుమ్ ఇల్లా కాసిబన్ కాసిఅ” (అంటే: వారిలో విముక్తి పొందిన ఏ ఒక్కరూ కొత్త వస్త్రాలు లేకుండా వెళ్లకూడదు). ఈ ఆదేశాన్ని పాటించడానికి, కొత్త వస్త్రాలను కొనుగోలు చేయడానికి బిస్ ర్ బిన్ సుఫ్యాన్ అనే అనుచరుడిని పంపారు. ఆయన కొత్తదుస్తులు తీసుకు వచ్చారు మరియు ప్రతి ఖైదీకి కొత్త దుస్తులు ఇవ్వబడ్డాయి.

**(సహి బుఖారి, కితాబుల్ అతఖ్, బాబ్ మన్ మలిక్ మన్ అరఫ రఖీఖ, హదీస్ 2539-2540) (సీరతున్నబ్బి లి ఇబ్నే హష్షామ్, పేజి 130, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్, 2001)(దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 309-314, బజమే ఇక్బాల్ లాహొూర్)(ఘజ్వాయే హునైన్, బాష్మీల్ పేజి 266, నఫీస్ అకాడమీ)**

ఉల్లేఖనం ప్రకారం, ముగ్గురు వ్యక్తులు మాత్రమే తమ ఖైదీలను తిరిగి ఇవ్వడానికి నిరాకరించారు: అక్రా బిన్ హాబిస్: “నాకు మరియు బనూ తమీమ్‌కు సంబంధించి నంత వరకు, మేము నిరాకరిస్తున్నాము” అని అన్నారు. ఉయైనా బిన్ హిస్న్ ఫజారీ: “నేను మరియు నా తెగ బనూ ఫజారా నిరాకరిస్తున్నాము” అని అన్నారు. అబ్బాస్ బిన్ మిర్దాస్: “నేను మరియు బనూ సులైమ్ ఖైదీలను తిరిగి ఇవ్వము” అని అన్నారు. అయితే, బనూ సులైమ్ తెగ వారు తమ నాయకుడి మాట వినడానికి నిరాకరించి, “మాకు సంబంధించినది ఏదైతే ఉందో, అది మేము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇచ్చేస్తాము” అని అన్నారు.

కొన్ని ఇతర ఉల్లేఖనాల ప్రకారం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించారు: “బనూ హవాజిన్ ఖైదీలందరూ విముక్తులు. ఎవరైతే తమ ఖైదీని విడుదల చేయకూడదను కుంటున్నారో, వారికి దాని బదులుగా ప్రభుత్వ ధనాగారం (బైతుల్ మాల్) నుండి ఆరు బలమైన ఒంటెలు ప్రతిఫలంగా ఇవ్వబడతాయి.”దీనితో, తమ ఖైదీలను ఇవ్వడానికి నిరాకరించిన వారంతా కూడా సమ్మతించారు. ఈ విధంగా, బనూ హవాజిన్ ఆరు వేల మంది ఖైదీలు విముక్తి చేయబడ్డారు.

కొన్ని ఉల్లేఖనాల ప్రకారం, ఉయైనా బిన్ హిస్న్ ఫజారీ తన ఖైదీని తిరిగి ఇవ్వడానికి నిరాకరించాడు, కానీ ఈ అవిధేయత వల్ల అతడు తీవ్రంగా పశ్చాత్తాపం పడవలసి రావడమే కాక శుభాలను కూడా కోల్పోయాడు అని గలదు.

ఉయైనా బిన్ హిస్న్ వృత్తాంతం ఇట్లు గలదు. అందరూ తమ ఖైదీలను తిరిగి ఇచ్చేసినప్పటికీ, ఉయైనా మాత్రమే ఇవ్వలేదని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకి తెలియ జేసినప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “అల్లాహ్ అతడిని నష్టంలో ఉంచుగాక.” అతడి ఖైదీకి సంబంధించిన సంఘటన ఏమిటనగా, అతడు ఒక యువతికి బదులుగా ఒక ముసలి స్త్రీని ఖైదీగా తీసుకున్నాడు. ప్రజలు అడిగినప్పుడు, “ఈ ముసలి స్త్రీని విడిపించడానికి ఆమె కుటుంబ సభ్యులు వచ్చినప్పుడు, ఆమెకు చాలా మంది పిల్లలు ఉంటారు కాబట్టి, నేను అడిగినంత విమోచన ధనం నాకు లభిస్తుంది” అని చెప్పాడు. కనుక ఖైదీలందరూ విడుదలైనప్పటికీ, ఇతడు విడుదల చేయడానికి నిరాకరించాడు. అప్పుడు ఆ ముసలి స్త్రీ కుమారుడు ఉయైనా వద్దకు వచ్చి, తమ తల్లిని వంద ఒంటెలకు బదులుగా విడిచి పెట్టమని కోరాడు. ఉయైనా, “ఇంకా ధర పెంచవచ్చు” అని అనుకుని, విడిపించడానికి నిరాకరించాడు. దీంతో ఆ కుమారుడు తిరిగి వెళ్లిపోయాడు. కొంతసేపటి తర్వాత, ఆ కుమారుడు తిరిగిరాడని ఉయైనాకు తెలిసి, ఉయైనా స్వయంగా ఆ కుమారుడి వద్దకు వెళ్లి, “నువ్వు ఇస్తున్నన్ని ఒంటెలు ఇప్పుడు కూడా ఇస్తావా?” అని అడిగాడు. దానికి ఆ కుర్రాడు, “ఇప్పుడు నేను కేవలం యాభై ఒంటెలు మాత్రమే ఇస్తాను” అని అన్నాడు. ఈ విధంగా చేస్తూ, ఆ ధర పది ఒంటెలకు చేరుకుంది. ఉయైనా ఇంకా ఎంతో కొంత అడిగితే, ఆ కుర్రాడు “సరే, అది కూడా ఇవ్వను” అని అన్నాడు. చివరకు ధర తగ్గుతూ వచ్చింది. చివరికి, “ఈ ముసలి స్త్రీని ఉచితంగానే నా నుండి తీసుకు వెళ్ళు” అని ఉయైనా అనవలసి వచ్చింది. దానికి ఆ కుర్రాడు, “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఖైదీని విడిపించేటప్పుడు కొత్త వస్త్రాన్ని కూడా ఇచ్చారు, కానీ ఈ ముసలి స్త్రీ ఆ భాగ్యాన్ని కోల్పోయింది, కాబట్టి నువ్వు ఆమెకు వస్త్రాన్ని కూడా ఇవ్వు” అని అన్నాడు.”నా దగ్గర ఏమీ లేదు, నేను అప్పటికే చాలా పేదవాడిని, ఆశపడ్డాను, దానిలో కూడా దెబ్బ తిన్నాను” అని ఉయైనా అన్నాడు. కానీ ఆ కుర్రాడు ఏదో ఒకటి తప్పకుండా ఇవ్వాలని పట్టుబట్టాడు. చివరకు ఉయైనాకు తన దుప్పటి ఇవ్వవలసి వచ్చింది. ఈ విధంగా, ఆ కుర్రాడు ఆ ఖైదీ స్త్రీని మరియు వస్త్రాన్ని కూడా తీసుకు వెళ్లాడు. వెళ్తూ వెళ్తూ, ఉయైనాను ఉద్దేశించి, “నీ బుర్ర తెలివితేటలు లేకుండా పూర్తిగా ఖాళీగాఉంది. సమయాన్ని సద్వినియోగం చేసుకునే సామర్థ్యం నీలో ఏమాత్రం లేదు” అని కూడా చెప్పాడు. అతడి ఇతర సహచరులు కూడా అతడిని దెప్పి పొడుస్తూ ఉన్నారు.

**(సుబులుల్ హుదా సంపుటి 5, పేజి 393-394, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)(ఘజ్వాయే హునైన్ బాష్మీల్, పేజి 295-297, నఫీస్ అకాడమీ)(దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 314-315, బజమే ఇక్బాల్ లాహొూర్)(ఘజ్వాతున్నబ్బి సల్లల్లాహు అలైహి వసల్లం, అలీ బిన్ బుర్హానొద్దీన్ హల్బీ, ఉర్దూ అనువాదం, పేజి 680-681, దారుల్ ఇషాఅత్ 2001)**

దురాశవల్ల అతడికి చివరికి ఏమీ దక్కలేదు.

బనూ హవాజిన్ నాయకుడు మాలిక్ బిన్ ఔఫ్ ఇస్లాం స్వీకరించడం గురించి ఇలా వ్రాయబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ హవాజిన్ బృందంతో వారి నాయకుడు మాలిక్ బిన్ ఔఫ్ గురించి అడిగారు, “అతడు ఎక్కడ ఉన్నాడు?” అని. దానికి వారు, “అతడు తాయిఫ్‌లోని బనూ సఖీఫ్‌తో ఉన్నాడు” అని చెప్పారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడికి సమాచారం అందించమని చెప్పారు: “అతడు నావిధేయత,ఆజ్ఞాపాలన అంగీకరించి వస్తే, ఖైదీలుగా ఉన్న అతని కుటుంబాన్ని కూడా అతనికి తిరిగి ఇచ్చేయబడుతుంది.” కొన్ని ఉల్లేఖనాల ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని కుటుంబం గురించి ప్రత్యేకంగా ఆదేశించి, వారిని బానిసలుగా ఎవరికీ ఇవ్వకూడదని చెప్పారు. వారి నివాసం మక్కాలో ఉమ్మే అబ్దుల్లా బిన్త్ అబీ ఉమయ్యా వద్ద ఏర్పాటు చేశారు. వారు వెంటనే అతనికి సమాచారం అందించారు. అతడు వెంటనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రావడానికి సిద్ధమయ్యాడు, కానీ బనూ సఖీఫ్ తెగ వారికి తను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళుతున్నాడని తెలిస్తే, వారు అతడిని బంధిస్తారేమో అనిభయపడ్డాడు. అందుకే, అతడు ఒకగుర్రం, ఒంటెను సిద్ధం చేసుకుని, రాత్రి చీకటిలో తాయిఫ్ నుండి బయలుదేరి, జి’రానాలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరయ్యాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడికి అతని కుటుంబాన్ని తిరిగి ఇవ్వడమే కాకుండా, ఒక వంద ఒంటెలను కూడా బహుమతిగా ఇచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈదాత్తృత్వం, ఔదార్యం చూసి, అతడు ముస్లిం అయ్యాడు, జీవితాంతం ఒక నిజాయితీ గల ముస్లింగా జీవించాడు. ఆ తర్వాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని హవాజిన్ తెగ ముస్లిములకు అధికారిగా, వారిసైన్యానికి కమాండర్‌గా నియమించారు.

**(ఘజ్వా హునైన్ బాష్మీల్ పేజి 299-300, నఫీస్ అకాడమీ) (సీరతున్న బవియ్యా లి ఇబ్నే హష్షామ్ పేజి 797, ఆమిర్ అమ్‌వాల్, హవాజిన్ వ సబాయా , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2001)**

ఈ మాలిక్ బిన్ ఔఫ్ అనే వ్యక్తే, ముస్లిములను నాశనం చేయాలనే ఉద్దేశంతో బనూ హవాజిన్, సఖీఫ్, ఇతర తెగలందరినీ ఒక్కటిగా చేసి తీసుకు వచ్చాడు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రక్తం కోసం దాహం గలవాడు. కానీ, వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం, క్షమ ఎంత గొప్పదంటే, ఆయన అతడికి సన్మార్గం లభించాలని ఆకాంక్షను కలిగి ఉండిరి. అతడు సన్మార్గాన్ని కోరుతూ వచ్చినప్పుడు, ప్రవక్త (స) అన్నీ క్షమించడమే కాకుండా, ఆ కాలపు అత్యంత విలువైన సంపద అయిన ఒక వంద ఒంటెలను కూడా బహూకరించారు.

ఈ యుద్ధ ఖైదీలలో షైమా అనే ఒక మహిళ కూడా ఉన్నది. ఇది ఆమె బిరుదు. ఆమె అసలు పేరు హుజాఫా. షైమా బందీ అయినప్పుడు, పట్టుకున్న వారితో, “నేను మీ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క పెంపకపు సోదరిని” అని చెప్పింది. కానీ అనుచరులు నమ్మలేదు. అన్సారులకు చెందిన ఒక బృందం ఆమెను పట్టుకుని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో ప్రవేశ పెట్టింది. ఆమె, “ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! నేను మీ పెంపకపు సోదరిని” అని చెప్పింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, “ఏదైనా గుర్తు ఉందా?” అని అడిగారు. ఆమె పంటి గుర్తును చూపించి, “నేను మిమ్మల్ని చిన్న తనంలో నాఒడిలో ఎత్తుకున్నప్పుడు, మీరు నన్ను కొరికిన గుర్తు ఇది” అని

చెప్పింది. ఈ సంఘటన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడా తర్వాత గుర్తుకు వచ్చి ఉండవచ్చును. ఆమె ఇంకా ఇలా చెప్పింది: "మేము ఆ సమయంలో మేకలను మేపుకునే వాళ్లం. మీ పెంపకపు తండ్రియే నా స్వంత తండ్రి. మీపెంపకపు తల్లియే నా స్వంత తల్లి. ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను మీ కోసం మేక పాలుపితికే దాన్ని, గుర్తు చేసుకోండి."

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గుర్తు ద్వారా గుర్తించి, లేచి నిలబడి, తన దుప్పటిని ఆమె కోసం పరిచి, "దానిపై కూర్చోండి" అని అన్నారు. ఆమెకు స్వాగతం పలికారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం కళ్ల నుండి కన్నీళ్లు వచ్చాయి.ఆయన తనను పెంచిన తల్లిదండ్రుల గురించి అడిగారు. దానికి ఆమె, "వారు మరణించారు" అని చెప్పింది.మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీకు మంచిదనిపిస్తే, మీరు మా వద్దే ఉండవచ్చు. మీకు గౌరవం, మర్యాద, ప్రేమ లభిస్తుంది. ఒకవేళ మీరు మీతెగవద్దకు తిరిగి వెళ్లాలనుకుంటే, నేను మీతో బంధుత్వం పాటిస్తాను, మీరు అక్కడికే వెళ్లవచ్చు." ఆమె, "నేను నా తెగ వద్దకు తిరిగి వెళ్లాలనుకుంటున్నాను" అని చెప్పింది. ఏది ఏమైనా, ఆమె ఇస్లాం స్వీకరించింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెకు ముగ్గురు బానిసలను, ఒక దాసీని ఇచ్చారు, ఆమెకు ఒకటి లేదా రెండు ఒంటెలు ఇవ్వాలని ఆదేశించారు. ఆ సమయంలో ప్రవక్త (స) హునైన్‌లోఉన్నారు, కాబట్టి ఆమెతో, "మీరు జి'రానాకు వెళ్లి, మీ తెగ వద్ద ఉండండి, నేను తాయిఫ్‌కు వెళుతున్నాను" అని అన్నారు. అందువలన, ఆమెజి'రానాకు వచ్చింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జి'రానాలో ఆమెను కలుసుకున్నారు. ఆమెకు మేకలను, గొర్రెలను కూడా బహూకరించారు. ఒక ఉల్లేఖనం ప్రకారం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెతో, "మీరు ఏమి అడిగినా మీకు ఇవ్వబడుతుంది, మీరు చేసిన సిఫారసు అంగీకరించబడుతుంది" అని అన్నారు. అందువల్ల, ఆమె తన తెగ అయిన బనూ సఅంకు చెందిన బజాద్ అనే వ్యక్తి కోసం సిఫారసు చేసింది. ఈ వ్యక్తి ఒక ముస్లింను చంపి, అతడిని దహనం చేసి, పారిపోయాడు. కానీ అనుచరులు అతడిని పట్టుకున్నారు. షైమా అతడి క్షమాపణ కోసం సిఫారసు చేసినప్పుడు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని క్షమించారు.

**(ఘజ్వా హునైన్, బాష్మీల్ పేజ 389-390, నఫీస్ అకాడమీ)(సుబూలుల్ హుదా వర్రిషాద్ ఫీ సీరత్ ఖైరుల్ ఇబాద్ సంపుటి 5, పేజ 333, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూత్1993)(దాయిరే మాఆరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజ 318-319, బజమే ఇక్బాల్ లాహోర్)**

వివరాలు లేనప్పటికీ, ఖచ్చితంగా దాని నష్టపరిహారం మొదలైనవి కూడా చెల్లించి ఉంటారు.

ఆ తర్వాత, అబూ దావూద్‌లోని ఒక ఉల్లేఖనం ప్రకారం, జి'రానావద్ద దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పెంచిన తల్లికూడా ప్రవక్త (స)ను కలుసుకున్నట్లు పేర్కొనబడింది. అయితే, ఈ ఉల్లేఖన కథకుల విషయం (సనద్) బలహీనమైనది అని చెబుతారు. పెంచిన తల్లి కలవలేదంటారు. బహుశా, పెంచిన తల్లి కలయిక మరొక సందర్భానికి సంబంధించినదై ఉండవచ్చు లేదా ఉల్లేఖనకర్తకు పొరపాటు జరిగి ఉండవచ్చు. ఎందుకంటే, సాధారణ ఉల్లేఖనాల ప్రకారం, హునైన్ యుద్ధానికి ముందే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పెంచిన తల్లి మరణించారు అని గలదు.

**(ఘజ్వాహునైన్ బాష్మీల్ పేజ 289, నఫీస్ అకాడమీ) (సునన్ అబీదావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫీ బర్రుల్ వాలిదైని హదీస్ 5144)(సీరత్ ఇబ్నే కసీర్ సంపుటి 3, పేజ690, దారుల్ మాఆరుఫా బీరూట్, లిబ్నాన్ 1976)(ఫతహుల్ వదూద్, సంపుటి 7, పేజ 410, మక్తబ జాయిజతు దబీఉల్ దౌలతు లిల్ ఖుర్ఆన్ కరీం)**

ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళినప్పుడు, మక్కా వాసులు ఒకప్రకటన చేశారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సజీవంగా లేదా మృతదేహంగా పట్టుకొచ్చిన వారికి వంద ఒంటెలు బహుమతిగా ఇవ్వబడును. ఈ సంఘటన చాలాప్రసిద్ధిచెందింది, చాలాసార్లు వివరించబడింది.ఇది విన్న సురాఖా బిన్ మాలిక్ అనే వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను వెంబడించాడు, ప్రవక్తను చేరుకున్నాడు. కానీ ఆ సమయంలో, అల్లాహ్ అద్భుతంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించి, సురాఖాను నిస్సహాయుడిని చేశాడు.ఆ సమయంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడితో ఇలా అన్నారు: "ఓ సురాఖా! కిస్రా కడాలు నీ చేతుల్లో ఉన్నప్పుడు నీ పరిస్థితి ఎలా ఉంటుంది?" అప్పుడు అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అభయపత్రం కూడా రాసి ఇవ్వమని అభ్యర్థించాడు.అదే సురాఖా, అదే అభయపత్రంతో సహా, జి'రానా వద్దకు వచ్చి ఇస్లాం స్వీకరించాడు.

**(దాయిరే మాఆరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజ 306-307, బజమే ఇక్బాల్ లాహోర్)**

ఈ సందర్భంలో, హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు మొక్కుబడి గురించి కూడా ప్రస్తావన ఉంది. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో ఇలా విన్నవించారు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! అజ్ఞాన కాలంలో నేను మస్జిద్ హరామ్‌లో ఒక రోజు ఇతికాఫ్ (ధ్యానం) చేస్తానని మొక్కుకున్నాను. దీనిపై మీ ఆదేశం ఏమిటి?" మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "మీరు వెళ్లి, మీ మొక్కుబడిని నెరవేర్చండి" అని అన్నారు. దీంతో హజ్రత్ ఉమర్ వెళ్లి, తన మొక్కుబడిని పూర్తి చేశారు.

**(బుఖారి కితాబుల్ ఇతాకాఫ్, బాబ్ మన్‌లం యరఅ అలైహి ఇజా ఇతకఫ్ హదీస్ 2042)**

దైవ ప్రవక్త (స) ఇంకా జి'రానాలోనే ఉండగా, ఒక రాత్రి ఉమ్రా చేయాలనే ఉద్దేశ్యంతో అక్కడి నుండి మక్కాకు వెళ్లారు. ఉల్లేఖనాల ప్రకారం, రాత్రికివెళ్లి అదే రాత్రి తిరిగి వచ్చారు. ప్రజలు, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఎక్కడికీ వెళ్లనట్లుగా, చాలా తక్కువ సమయం కోసం మాత్రమే వెళ్లినట్లు భావించారు.

**(ఘజ్వాతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం ఇమాం హలబీ, ఉర్దూ అనువాదం. పేజ 683, దారుల్ ఇషాఅత్ 2001)(ఉమ్దతుల్ ఖారి, కితాబుల్ హజ్, సంపుటి 9, పేజ 301, దారుల్ హయాతుర్రాస్, 2003)(దాయిరే మాఆరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజ 318-319, బజమే ఇక్బాల్ లాహోర్)**

మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మదీనాకు తిరిగి వెళ్లడం గురించి ఇలా వ్రాయబడింది. జుల్ ఖ'దానెలలో ఇంకాపన్నెండు రోజులు మిగిలి ఉండగా, గురువారంరోజున, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి ప్రయాణం మొదలుపెట్టారు. అంతకుముందు, ప్రవక్త (స) హజ్రత్ అత్తాబ్ బిన్ ఉసైద్‌ను మక్కాకు గవర్నర్‌గా నియమించారు. ప్రజలకు ఖురాన్, ధర్మం నేర్పడానికి ఆయన వెంట హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి మరియు హజ్రత్ అబూ మూసా అష్‌అరీలనుమక్కాలో వదిలిపెట్టారు. దారిలో కలిసే ప్రజలకు బహూకరించడానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని జంతువులను తమ వెంట ఉంచుకున్నారు. ప్రవక్త (స) జి'రానా లోయ నుండి బయలుదేరి, సర్‌ఫ్ మీదుగా వెళ్లి, ఆపై మర్రుజ్జహ్రాన్ చేరుకున్నారు. ఇలా తొమ్మిది రోజుల ప్రయాణం తర్వాత మదీనా చేరుకున్నారు. అప్పుడు జుల్ ఖాదానెలలో ఇంకామూడు రాత్రులు మిగిలి ఉండెను.

మక్కా విజయం, హునైన్ యుద్ధం మరియు తాయిఫ్ ముట్టడితో సహా ఈ అన్ని సైనిక కార్యకలాపాలకు రెండు నెలల పదహారు రోజుల సమయం పట్టింది.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సీరత్ ఖైరుల్ ఇబాద్, సంపుటి 5, పేజ 406-407, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్1993) (ఘజ్వా హునైన్, బాష్మీల్ పేజ 306-307 నఫీష్ అకాడమీ)**

ప్రాశ్చాత్యవాద విమర్శకులు మక్కా విజయం, హునైన్ యుద్ధం, తాయిఫ్ ముట్టడి గురించి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ప్రాచ్యవాదులకు ఎటువంటి నిజమైన అభ్యంతరాలు దొరకనప్పటికీ, వారి అభ్యంతరాలలో ఒకటి లేదా రెండు ఇక్కడ వివరించబడ్డాయి వాటిని నేను ప్రస్తావిస్తున్నాను. ఆధునిక ప్రాచ్యవాది అయిన విలియం మోంట్గోమెరీ వాట్ఇలా అన్నాడు. దీని అనువాదం ఇట్లు గలదు. "కొంతమంది ప్రముఖ అనుచరులకు ఇవ్వబడిన కొద్దిపాటి స్త్రీలను మినహాయించి, మిగిలిన యుద్ధ ఖైదీలు మరియు లభించిన ధనం మస్ఊద్ బిన్ అమ్ర్ ఘఫారీ రజి పర్యవేక్షణలో జి'రానాలో ఉంచబడెను."

(Muhammad at Madina by W.Montgomery Watt Page73Chapter The Battle of Hunayn, The Consolidation of Victory Oxford University Press Karachi2006)

ఇదేవిధంగా, సర్ విలియం మ్యూర్ఇలా వ్రాశాడు: "ఖైదీలలో ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకు రాబడిన ముగ్గురు అందమైన స్త్రీలలో, ఒకరిని హజ్రత్ అలీకి, ఒకరిని ఉస్మాన్‌కు, ఒకరిని హజ్రత్ ఉమర్‌కు వారు ఇచ్చారు. హజ్రత్ ఉమర్ తన వాటాలోని స్త్రీని తన కుమారుడు హజ్రత్ అబ్దుల్లాకు ఇచ్చారు. మిగిలిన ఇద్దరికి ఏమైందో తెలియదు." "ఇది ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చరిత్ర గురించి ఆంతరంగిక జ్ఞానాన్ని తెలియ జేస్తుంది. ఎందుకంటే వారు తనభార్య తండ్రికి (హజ్రత్ ఉమర్), మరియు తన కుమార్తెల భర్తలకు (హజ్రత్ అలీ, హజ్రత్ ఉస్మాన్) ఖైదీలైన అమ్మాయిలను ఇస్తున్నారు," అని చెప్పాడు.

(The Life of Mahomet by Sir William Muir page435Chapter The Hawazinite Prisoners Released,Mahomet Presents Female Slaves to Ali,Othman and Omar London Smith,Elder,&CO.,15Waterloo Place1878)

అంటే, బంధు ప్రీతిని చూపారని అభ్యంతరం వ్యక్తం చేయడానికి ప్రయత్నించారు.

అయితే, ఈ అభ్యంతరంలో కూడా వాస్తవం లేదు. ఎందుకంటే, హునైన్ యుద్ధం సందర్భంగా బానిస స్త్రీల పంపిణీ ఈ విధంగా జరిగినట్లు సీరత్ హల్బియా లేదా తబఖాత్ ఇబ్న్ సఅద్ వంటి గ్రంథాలలో ప్రస్తావన లేదు. ధన సంపద (ఆస్తుల) పంపిణీ గురించి మాత్రం ప్రస్తావన ఉంది. తబఖాత్ ఇబ్న్ సఅద్‌లో ఇలా వ్రాయబడింది: "ఆ రోజు ముస్లిములకు ఆరు వేల మంది ఖైదీలు లభించారు. బహుదైవారాధకులు ఇస్లాం స్వీకరించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ప్రజలలో మీరు ఉత్తములు. మీరు మా ఆస్తులు, స్త్రీలు మరియు పిల్లలను బంధించారు' అని అన్నారు." దానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములతో ఇలా అన్నారు: "మీలో ఎవరి వద్దనైన ఈ ఖైదీలలో ఎవరైనా ఉండి, వారిని తిరిగి ఇవ్వడానికి మనస్ఫూర్తిగా అంగీకరిస్తే, ఆ మార్గం ఉత్తమమైనది. ఎవరైతే అంగీకరించరో, వారు వారిని మాకు (బైతుల్ మాల్‌కు) ఇచ్చేయండి. అది మాపై అప్పుగా ఉంటుంది. మాకు ఏదైనా లభించినప్పుడు, మేము ఆ అప్పును చెల్లిస్తాము." వారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము సంతోషంగా

ఉన్నాము, అంగీకరిస్తున్నాము" అని అన్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "మీలో ఎవరైనా అంగీకరించని వారు ఉన్నారేమో నాకు తెలియదు. అందువల్ల, మీరు మీ ప్రతినిధులను పంపండి, వారు మా ముందు ఈ విషయాన్ని ప్రవేశ పెడతారు" అని అన్నారు. ఇది ఇంతకు ముందు కూడా వివరించబడింది. మొత్తానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు ప్రతినిధులు వచ్చి, ప్రజలు అంగీకరించారని, సంతోషంగా ఉన్నారని విన్నవించారు.

(الطبقات الکبریٰ لابن سعد الجزء2 صفحہ 118 غزوہ رسول اللہ ﷺ الی حنین دار الکتب العلمیة بیروت 1990ء)

హునైన్ యుద్ధ ఖైదీల నిర్వహణ మరియు వారి విడుదల కోసం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించిన దయగల వ్యూహం గురించి, ప్రామాణిక చరిత్ర ఆధారాలతో కూడిన వివరాలు ఇప్పటికే వివరించబడ్డాయి. ఈ చారిత్రక వాస్తవం గురించి సర్ విలియం మ్యూర్కు కూడా బాగా తెలుసు. అందుకే, తన అభ్యంతర పూరిత శైలిలో రాసినప్పటికీ, ఆ సత్యాన్ని వెల్లడించకుండా ఉండ లేక పోయాడు. అతడు ఇలా వ్రాసాడు:

"హునైన్ ఖైదీలందరూ విడుదల చేయబడ్డారు."

(The Life of Mahomet by Sir William Muir page435Chapter The Hawazinite Prisoners Released,Mahomet Presents Female Slaves to Ali,Othman and Omar London Smith,Elder,&CO.,15Waterloo Place1878)

అతడి ఈ ప్రకటన స్వయంగా అతడి అభ్యంతరాన్ని ఖండిస్తుంది. ఈ యుద్ధ సంఘటనలను సమీక్షిస్తే, ప్రారంభంలో ఖైదీలను నిర్వహణ కోసం అనుచరులకు అప్పగించినప్పటికీ, అంతిమంగా, ఆ ఏర్పాట్లన్నీ పూర్తి చేసి, వారందరినీ మస్ఊద్ బిన్ అమ్రర్ ఘఫారీ పర్యవేక్షణలో జి'రానాకు పంపినట్లు స్పష్టమవుతోంది. ఆ తరువాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ నుండి తిరిగి వచ్చి, బనూ హవాజిన్ తెగ వారితో సంప్రదింపులు జరిపినప్పుడు, ప్రవక్త తన ప్రత్యేక దయ గల వ్యూహంతో ప్రతి వ్యక్తికి అప్పగించిన ఖైదీలను విడుదల చేయించారు. గతంలో వివరించిన వివరాలలో ఇదంతా స్పష్టంగా చెప్పబడింది. ప్రముఖ ప్రాచ్యవాది మోంట్గోమెరీ వాట్కు ఈ వాస్తవం గురించి పూర్తిగా తెలుసు, ఎందుకంటే అతడు అదే చోట ఇలా వ్రాశాడు: "చాలా కాలం తర్వాత, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి విన్నవారు కథలకు అదనపు మెరుగులు జోడించారని తెలుస్తోంది, లేదా ఈ కథలు స్వయంగా సృష్టించబడినవి అయ్యి ఉండవచ్చు."

(Muhammad At Medina by W.Montgomery Watt page73Chapter The Battle of Hunayn,The Consolidation of Victory Oxford University Press Karachi2006)

మాగోలిస్అనే మరో ప్రాచ్యవాది తాయిఫ్ నాయకుడు మాలిక్ బిన్ ఔఫ్ నస్రీ గురించి మరో అభ్యంతరం వ్యక్తం చేశాడు: "అతడిని (అనగా మాలిక్ బిన్ ఔఫ్ను) బలవంతంగా ఇస్లాంలోకి మార్చారు."

(Mohammed And The Rise of Islam by D.S Margoliouth Page Chapter The Taking of Meccah G.P Putnam's Sons New 403 York and London The Knickerbocker Press Third Edition)

మాగోలిస్ ఈ అభ్యంతరంపూర్తిగా నిరాధారమైనది, మరియు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర పట్ల ప్రాచ్యవాదుల సాధారణ వైఖరికి ఇది ఒక ఉదాహరణ. దాయాసాగరుడైన వారి కరుణామయ సంఘటనకు కూడా, వాస్తవంతో ఏమాత్రం సంబంధం లేని విధంగా, బలవంతపు రంగు పూయడానికి ప్రయత్నించారు. ఈ సంఘటన వివరాలు సీరత్ ఇబ్న్ హిషామ్ లో నమోదు చేయబడ్డాయి: దయగల మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ హవాజిన్ బృందం దయ కోసం చేసిన విన్నపాన్ని అంగీకరించి, వారి ఖైదీలను, ఆస్తులను తిరిగి ఇచ్చినప్పుడు, గతంలో చెప్పినట్లుగా, ప్రవక్త (స) కు తాయిఫ్లో ఉన్న నాయకుడు మాలిక్ బిన్ ఔఫ్ కూడ గుర్తుకు వచ్చాడు. అప్పుడు ప్రవక్త (స) ఇలా అడిగారు: "మాలిక్ బిన్ ఔఫ్ను గురించి చెప్పండి, అతడి పరిస్థితి ఏమిటి?" దానికి వారు: "అతడు సఖీఫ్ తెగతో కలిసి తాయిఫ్లో ఉన్నాడు" అని విన్నవించారు. అప్పుడు మాలిక్ బిన్ ఔఫ్ విషయంలో ఆయన దయ మరొక్కసారి వ్యక్తమైంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "వెళ్లి అతడికి తెలియజేయండి, అతడు ఇస్లాం స్వీకరిస్తే, అతడి కుటుంబం మరియు ఆస్తి అతడికి తిరిగి ఇవ్వబడును." ఇంతటితో ఆగకుండా, అతడికి ఒక వంద ఒంటెలు కూడా ఇవ్వబడతాయి" అని కూడా అన్నారు.

ఇక్కడ గమనించదగిన విషయం ఏమిటంటే, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విజేత. మాలిక్ బిన్ ఔఫ్ నుండి ప్రవక్త (స) కు ఎటువంటి కోరిక లేదా ప్రయోజనం ఆశించదగినది లేకుండెను. ఏ చట్టం ప్రకారం చూసినా, మాలిక్ బిన్ ఔఫ్కు సంబంధించిన విషయంలో ప్రవక్త (స) ఒక అణువు కూడా బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ, తమ సహజ దయగల భావనతో, ప్రవక్త (స) అతడికి ఇస్లాం స్వీకరించమని సందేశం పంపారు. అతడి కుటుంబం, ఆస్తి, ఒంటెలు ఇస్తానని వాగ్దానం చేశారు.

ఇక్కడ గమనిస్తే, ఇస్లాం మాలిక్ హృదయంలో అప్పటికే స్థిరపడి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సందేశం అతడికి అందినప్పుడు, ప్రవక్త (స)ను కలవడానికి వెంటనే బయలు దేరాడు. తాయిఫ్ నుండి బయలుదేరి, జి'రానా లేదా మక్కాలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకున్నాడు. ఆ తర్వాత మాలిక్ ముస్లిం అయ్యాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడికి అతని కుటుంబాన్ని, అతని ఆస్తులతో పాటు అదనంగా ఒక వంద ఒంటెలను బహూకరించారు. దీంతో అతడు ఇస్లాం స్వీకరించాడు. ఇస్లాం స్వీకరించే సమయంలో, అతడు కొన్ని కవితలు కూడా చెప్పాడు. వాటిలో ఒక కవితా పంక్తి ఇది:

مَا اِنْ رَاَیْتُ وَلَا سَمِعْتُ بِمِثْلِهٖ    فِی النَّاسِ کُلِّهِمْ بِمِثْلِ مُحَمَّدٖ

దీని అర్థం:" ప్రజలందరిలోనూ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) లాంటి వ్యక్తిని నేను ఎప్పుడూ చూడలేదు, మరియు ఇంతటి ఉన్నతమైన వ్యక్తి గురించి నేను ఎప్పుడూ వినలేదు."

(السیرة النبویة لابن ہشام صفحہ 797 امر اموال ھوازن وسبایاھا...... دار الکتب العلمیة بیروت 2001ء)

హునైన్ యుద్ధం తరువాత జరిగిన సంఘటనలు ఇవి. దీని తరువాత మిగిలిన సైనిక దండ యాత్రలు వివరించబడతాయి. ఇన్షా అల్లాహ్.

"ఈ సమయంలో నేను ఇద్దరు దివంగతుల గురించి ప్రస్తావించాలనుకుంటున్నాను. ఆ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియల ప్రార్థన కూడా చేయిస్తాను." మొదటి వారు గౌరవనీయులైన డాక్టర్ లయీక్ అహ్మద్ ఫరూఖ్ గారు. వీరు కెనడాలో పరమపదించారు. అనేక సంవత్సరాలు జీవిత సమర్పిత డాక్టర్గా ఆఫ్రికాలో సేవ చేశారు. గత కొద్ది రోజుల క్రితం వీరు 83 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజి'ఊన్ మృతుడు 'మూసీ' కూడా. ఆయన కుటుంబంలో భార్య, ఒక కుమారుడు, మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మజ్లిస్ నుస్రత్ జహాన్ పథకం కింద, వీరు 1974లో ఘానాకు పంపబడ్డారు. 1978 వరకు అక్కడి సెంట్రల్ హాస్పిటల్లో సేవ చేశారు. మూడు సంవత్సరాల అంకిత సేవ పూర్తయిన తర్వాత, ఆరోగ్యం క్షీణించడం వల్ల సెలవు కోరినప్పుడు, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అస్ సాలిస్ గారు వీరిని మరో సంవత్సరం పాటు సేవ చేయమని కోరారు. వీరి వద్దకు చాలా క్లిష్టమైన కేసులు వచ్చేవి. కొన్ని కేసులను ప్రభుత్వ ఆసుపత్రికి పంపేవారు, కానీ రోగులు, "నేను చికిత్స చేయించుకోవాలంటే అహ్మదీయ హాస్పిటల్లోనే, అహ్మదీ డాక్టర్ వద్దే చేయించుకుంటాను" అని చెప్పేవారు. ఆయన చేసిన అనేక శస్త్రచికిత్సలు, ఏమాత్రం ఆశ లేనివి కూడా అల్లాహ్ దయతో విజయవంతం అయ్యాయి. స్ట్రాంగ్యులేటెడ్ హెర్నియావంటి ఒక అత్యంత క్లిష్టమైన కేసును కూడా ఆయన విజయవంతంగా నిర్వహించారు. ఆ సమయంలో ఆయన అల్లాహ్ను ప్రార్థించారు, ఫలితంగా అల్లాహ్ విజయాన్ని ప్రసాదించాడు. 1984లో, వీరు తిరిగి ఆఫ్రికాలోని గాంబియాకు పంపబడ్డారు. 1993 వరకు, పూర్తి త్యాగ స్ఫూర్తితో సేవ చేశారు.

ఆయన కుమారుడు చెప్పినట్లుగా, ఆయన చాలానిశ్శబ్ద స్వభావం, ప్రార్థనా పరుడు, వినయం, అణకువ, సహనం మరియు స్థిరత్వానికి ఉదాహరణ. జీవితమంతా మానవ సేవలోగడిపారు. గాంబియాలోని చిన్న, వెనుకబడిన గ్రామం అంజువారాలో సేవ చేస్తున్నప్పుడు పరిస్థితులు చాలాకష్టంగాఉండేవి. తినడానికి సరిగా ఏమీ ఉండేది కాదు, వేడి ఎక్కువగా ఉండేది, విద్యుత్, నీరువంటి కనీస సదుపాయాలు కూడా ఉండేవి కావు. అయినప్పటికీ అక్కడ సేవ చేశారు. ఆయన కుమారుడు ఇలా తెలిపాడు. "నాకు కూడా అనారోగ్యంగా ఉండేది, నా కాళ్ళకు పొక్కులు వచ్చేవి. అప్పుడు మా తండ్రిగారు నన్ను ఎత్తుకుని పాఠశాలకు తీసుకువెళ్లి, అక్కడ దింపేవారు. ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదు''. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అర్-రాబి' రహిమహుల్లాహ్ గారు 1988లో గాంబియాను సందర్శించినప్పుడు, తమ ఇంటికి ప్రత్యేకంగా రావడం తమకు గొప్ప గౌరవం అని కుమారుడు పేర్కొన్నారు. ఆ ఇంట్లో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు, అయినప్పటికీ ఖలీఫా గారు "నేను మీతో భోజనం చేస్తాను" అని చెప్పి, మిగతా సిబ్బందిని బయటకు వెళ్లమని చెప్పారు. అది తమకు గొప్ప గౌరవంగా భావించారు. లాహోర్లో ఉద్యోగం చేస్తున్నప్పుడు జరిగిన ఒక సంఘటనను ఆయన చెప్పేవారు: ఒకసారి తన రక్తపోటు (బీపి ) బాగా తగ్గిపోయి, టేబుల్పై పడుకున్నారు. తనకు మరణం ఆసన్నమవుతోందని అనిపించింది. డాక్టర్లకు తమ ఆరోగ్యం గురించి కొన్ని అనుమానాలు ఉంటాయి. అదే సమయంలో, ఆయనకు ఒక దైవిక స్వరం వినిపించింది: "ఇంకా సమయం రాలేదు, కెనడా వెళ్లి వచ్చిన తర్వాత జరుగుతుంది."ఆయన ఇట్లు చెప్పేవారు, "అల్లాహ్ తన శక్తి వంతమైన పద్ధతిలో, చాలా సంవత్సరాల తర్వాత, ఆమాటను కెనడాలో నెరవేర్చాడు."

వారొక సారి 1978లో ఘానా నుండి తిరిగి వచ్చినప్పుడు, జమాఅత్ బృందంతో పాటు ఖలీఫతుల్ మసీహ్ అస్-సాలిస్ రహిమహుల్లాహ్ గారిని కలవడానికి వెళ్లారు. ఖలీఫతుల్ మసీహ్ అస్-సాలిస్ గారు వారితో, "మీరు తిరిగి వచ్చారు. మీరు ఎక్కడి నుండి వచ్చారో అక్కడికే నేను మిమ్మల్ని తిరిగి పంపిస్తాను" అని అన్నారు. డాక్టర్ సాహెబ్, "నాకు అర్థం కాలేదు, ఎందుకంటే నేను మళ్లీ జీవితాన్ని అంకితంచేయడం లేదు కదా" అని అనుకున్నారు. కానీ 1983లో, వారికి సెక్రటరీ నుస్రత్ జహాన్ రబ్వా నుండి ఒక లేఖ అందింది: "మీ నియామకం పరిశీలనలో ఉంది, కాబట్టి రండి."ఆ తర్వాత, 1984లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అర్-రాబి' గారు వారిని తిరిగి ఆఫ్రికాలోని గాంబియాకు పంపారు. వారు దీనిని ఒక అద్భుతంగా భావించారు: "ఒక ఖలీఫా ఒక మాట పలికారు, మరొకరు దాన్ని పూర్తి చేశారు."

కీర్తిశేషులు, ఘనా మాజీ అమీర్ అయిన వహాబ్ ఆదమ్ గారు ఇలా చెప్పేవారు: "డాక్టర్ గారు ఎప్పుడు ఏ రోగి పరిస్థితి క్లిష్టంగా చూసినా, వెంటనే నఫిల్ నమాజులు చేసే వారు."

(వక్త మాట్లాడుతూ): "నేను కూడా వారు ఘనాలో ఉన్నప్పుడు కొంతకాలం గడిపాను, వారితో సమయం గడిపాను, నేను వారిని చూశాను. వారుఅత్యంత గౌరవనీయమైన, వినయ పూర్వకమైన మరియుసేవా దృక్పథం కలిగిన వ్యక్తి. జీవిత సమర్పితులను చాలాగౌరవించేవారు. వారిలో, వారి సతీమణిలో ఆతిథ్యం ఎక్కువగా ఉండెను. చాలా తక్కువ మందిలో ఉండే ఇలాంటి విశేష లక్షణాలు వారిలో ఉండెను"

ప్రస్తుతం జామియా కెనడాకు ప్రిన్సిపాల్‌గా ఉన్న దావూద్ హనీఫ్ సాహెబ్, గతంలో గాంబియాలో జమాత్ అమీర్‌గాఉండేవారు. ఆయన ఇలా అన్నారు:" వారు (డాక్టర్ లయిూక్ అహ్మద్ ఫరూఖ్ సాహెబ్) ఎప్పుడూ మానవ సేవకోసం సిద్ధంగా ఉండేవారు. పగలు లేదా రాత్రి చూడకుండా, ఎవరైనా కష్టాల్లో ఉంటే, వెంటనే వారికి సేవ చేయాలని మాత్రమే చూసేవారు."వారు నియమించబడిన ఆసుపత్రి ప్రాంతం చాలా చిన్నది. అక్కడికి చేరుకోవడానికిరెండు ఫెర్రీలు మారవలసి వచ్చేది. వారి నివాసం కూడా పాత, ఉపయోగంలో లేని స్టోర్ రూంలోఉండేది. దానిని శుభ్రం చేసి, ఇల్లుగా మార్చుకున్నారు. కానీ వారు చాలా సంతోషంగా ఉన్నారు.అక్కడ కరెంట్లేదు, నీళ్లులేవు, టెలిఫోన్లేదు. నీటిని బావి నుంచో లేదా నది నుంచో స్వయంగా తెచ్చుకోవలసి వచ్చేది. వారు కొవ్వొత్తులు లేదా లాంతర్లు ఉపయోగించే వారు. సాధారణంగా, వారు పగటిపూట సూర్యకాంతిలో శస్త్రచికిత్సలు (సర్జరీలు) చేసేవారు. ఆపరేషన్లకు ఉపయోగించే తమ సాధనాలను గ్యాస్ స్టవ్ మీద స్టెరిలైజ్ (శుద్ధి) చేసుకునేవారు.ఇటువంటి పరిస్థితుల్లో వారు సేవ చేశారు. ఈ రోజుల్లో డాక్టర్లు ఈ పరిస్థితులను అంగీకరించడానికి అస్సలు సిద్ధంగా ఉండరు, ఇది ఎలా సాధ్యమైందో వారికి తెలియదు కూడా.

ఒకసారి, వారు అక్కడే ఉన్నప్పుడు, దొంగలు ఒక ఇంట్లో దోపిడీకి వచ్చారు. ప్రజలు అలజడి చేయడంతో, దొంగలను చుట్టుముట్టారు. దీంతో దొంగలు తమకత్తి లాంటి ఆయుధంను తీసి, ఒక వ్యక్తి తలపై తీవ్రంగా కొట్టారు. అతడికి పెద్ద గాయం అయింది.వెంటనే, రాత్రిపూట డాక్టర్ గారిని పిలిచారు. ఆయన ఆలస్యం చేయకుండా వెంటనే సర్జరీ ప్రారంభించారు. ఆపరేషన్ను టార్చ్ లైట్, కొవ్వొత్తి వెలుగులో చేశారు. ఈ రోజుల్లో ఇలాంటి దాన్ని ఊహించడం కూడా సాధ్యం కాదు. అల్లాహ్ దయతో, ఆ సర్జరీ విజయవంతమైంది, మరియు ఆ రోగి బతికాడు. మానవ సేవే లక్ష్యం.

ఒకసారి ఒకపేదవాడు డాక్టర్ గారి వద్దకు వచ్చి, "నా గ్రామం చాలా దూరంలో ఉంది, రవాణా సౌకర్యం కూడా అందుబాటులో లేదు. నేను రోగిని ఇక్కడికి తీసుకు రాలేకపోతున్నాను. దయచేసి మీరు వచ్చి రోగిని చూడండి" అని వేడుకున్నాడు.ఆయన వెంటనే ఆ వ్యక్తితో బయలుదేరి, రోగిని చూసి చికిత్సచేశారు. ఆ రోగి కోలుకుని బాగుపడ్డాడు.ఆ ప్రాంతంలోని పార్లమెంట్ సభ్యుడికి ఈ విషయం తెలిసింది. ఆయన ఈ సహాయానికి ధన్యవాదాలు చెప్పడానికి డాక్టర్ గారి క్లినిక్‌కు వచ్చారు. ఆ తరువాత, ఆయన ఎప్పుడు వచ్చినా, తప్పకుండా డాక్టర్ గారిని కలవడానికి వచ్చేవారు.నిజమైన అర్థంలోమానవ సేవచేస్తున్నది మీరే అని ఆయన ఎప్పుడూ వ్యక్తపరిచే వారు.అల్లాహ్ తఆలా వారి పట్ల క్షమాగుణంతో, దయతో వ్యవహరించు గాక. వారిహోదాలను ఉన్నతం చేయుగాక. వారి భార్యాబిడ్డలను తన రక్షణలో ఉంచుగాక, వారికిసహనం, ధైర్యాన్ని ప్రసాదించుగాక.

రెండవ అంత్యక్రియల ప్రార్థన: హమీద్ అహ్మద్ ఘోరీ హైదరాబాద్, ఇండియా గారిది.వీరు కూడా గత కొద్ది రోజుల్లో74 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజి'ఊన్. మృతుడు' మూసీ'గా ఉన్నారు. ఆయన కుటుంబంలో భార్య, ఒక కుమార్తె మరియు నలుగురు కుమారులు ఉన్నారు. మనవళ్లు, మనవరాళ్లు కూడా ఉన్నారు. పిల్లలందరూ ఏదో ఒక రూపంలో జమాఅత్ సేవచేస్తున్నారు. వీరు ఖాదియాన్‌లోని నాజర్–ఎ–ఆ'లా అయిన ఇనామ్ ఘోరీ గారి తమ్ముడు.సమద్ ఘో రీ ముబల్లిఘ్ మరియు అల్బేనియా జమాఅత్ అమీర్ గారి తండ్రివీరు. వీరు ఉపవాసాలు, ప్రార్థనలకు కట్టుబడి ఉండేవారు, తహజ్జుదద్ చేసేవారు.వారికి పవిత్ర ఖురాన్ అంటే చాలా ప్రేమ ఉండేది, దానిని తరచుగా చదువుతూ ఉండేవారు, కంఠస్థం చేయడానికి కూడా ప్రయత్నించే వారు. ఆరోగ్యం సహకరించినంత కాలం, వారు నవాఫిల్ పూర్తి చేసిన తరువాత, ఫజర్ ప్రార్థనకు ముందు, అహ్మదీయ ఇళ్ల వద్దకు వెళ్లి, తలుపు తట్టి, ప్రజలను ఫజర్ నమాజ్ కోసం మసీదుకు పిలిచే వారు. వీరికి హజ్ మరియు ఉమ్రా చేసే అదృష్టం కూడా లభించింది. ఖిలాఫత్ ఆదేశాలను అనుసరించేవారు. చిన్నదైనా, పెద్దదైనా ప్రతి ఆదేశంపై తాను ముందుగా ఆచరించాలని ప్రయత్నించేవారు. ఎందుకంటే వారు జమాఅత్‌లో ప్రసంగాలు కూడా ఇచ్చేవారు, కాబట్టి తాను ఆచరించి, ఆ తరువాత జమాఅత్‌కు తెలియజేయాలని అనుకునేవారు. ఈ విషయంలో అల్లాహ్ దయతో వ్యవహరించేవారు. వారు విజయవంతం కూడా అయ్యేవారు.

వారు హోమియోపతి చికిత్స కూడా చేసేవారు. ఇంట్లో మందులను నిల్వ ఉంచుకుని, రోగులకు ఉచితంగా ఇచ్చేవారు.ఆర్థిక త్యాగాలలో ఎల్లప్పుడూ ముందుండే వారు. వారి సన్నిహిత బంధువు ఒకరు చెప్పిన వివరాల ప్రకారం: "నా హిస్సా ఆమద్ చెల్లింపు ఆలస్యం అయింది, అప్పుడు మరణించిన వారు స్వయంగా సెక్రటరీ మాల్ వద్దకు వెళ్లి, నా తరఫున ఆ చందాను చెల్లించారు. ఆ తర్వాత నన్ను హెచ్చరిస్తూ, 'ఇకపై నీ బకాయి ఉండకూడదు, ముందుగా చందా చెల్లించు' అని అన్నారు." వారు బంధుత్వాన్ని చాలా పాటించే వారు మరియు తరచుగా తమ బంధువులందరినీ ఇంటికి పిలిచి, వారి సుఖదుఃఖాలలో పాలుపంచుకునేవారు.కేంద్ర ప్రతినిధులను, ముబల్లిగీన్లను చాలా గౌరవించేవారు.హైదరాబాద్ నాయబ్ అమీర్‌గా, సెక్రటరీ తాలీమ్ ఉల్ ఖురాన్‌గా, తమ ప్రాంతానికి సదర్ జమాత్‌గా, నాజిమ్ అన్సారుల్లాగా మరియు దక్షిణ భారతదేశం మజ్లిస్ అన్సారుల్లాకు నాయబ్ సదర్‌గా కూడా సేవ చేసే భాగ్యం వారికి దక్కింది. ఏదేమైనా, వారి చాలా జమాఅత్ సేవలు ఉన్నాయి. ఒకసారి జల్సా సాలానా యు.కె.లో కూడా పాల్గొన్నారు.అల్లాహ్ తఆలా వారి పట్ల క్షమాగుణంతో, దయతో వ్యవహరించుగాక. వారి కుమారుడు ముబల్లిఘ్ ఆల్బేనియాలో ఉన్నందున అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు. అల్లాహ్ వారికి కూడా సహనం, ధైర్యాన్ని ప్రసాదించుగాక. ఏది ఏమైనా, వారి అంత్యక్రియల ప్రార్థన తర్వాత చదివిస్తాను.

❖❖❖

---

(12వ పేజి తరువాత)

ముస్లింలు, మహా ప్రవక్త (స) వినాశనం ఖచ్చితంగా జరుగుతుందని వారు ఆశించిరి. నఊజుబిల్లాహ్.

ఏదేమైనా, ఇది వారి కోరికమాత్రమే. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తరువాత ప్రస్తావింతును. ఇన్షా అల్లాహ్

ఈ రోజు రబ్వాలోని గోల్ బజార్‌లో ఉన్న మస్జిద్ మెహదీపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో మన ఐదారుగురు వ్యక్తులు గాయపడ్డారు.గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి చాలా విషమంగా ఉంది. వారిద్దరికీ కడుపులో బుల్లెట్లు తగిలాయి. వారికి ఆపరేషన్ కూడా జరుగుతున్నట్లు తెలిసింది. అల్లాహ్ దయతో వారి పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిస్తున్నాము. గాయపడిన ఇతరులపై కూడా అల్లాహ్ అనుగ్రహం చూపాలని కోరుకుంటున్నాము.ఉగ్రవాదులలో ఒకరిని మన సెక్యూరిటీ సిబ్బంది సభ్యులు హతమార్చారు. ఒక ఉగ్రవాది పారిపోయాడు.ఇది ఇప్పటి వరకు అందిన సమాచారం. మిగతా వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అల్లాహ్ ఈ ఉగ్రవాదులను, చట్టాన్ని ఉల్లంఘించే వారిని, జమాఅత్ వ్యతిరేకులను త్వరగా శిక్షించాలని ప్రార్థిస్తున్నాము. పంజాబ్‌లో 100 శాతం నేరాలు అదుపులోకి వచ్చాయని, ఇప్పుడెవరూ నేరస్థులు లేరని పంజాబ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, పాలక వర్గం ప్రకటిస్తున్నారు. కానీ అహ్మదీయులపై జరుగుతున్న దాడులు, హత్యలు, గాయపరచడం లేదా వారి ఆస్తులకు నిప్పు పెట్టడం వంటి వాటిని వారు నేరంగా పరిగణించడం లేదనుకుంటా. అల్లాహ్ ఈ ప్రభుత్వాలకు కూడా తెలివిని ప్రసాదించుగాక, అల్లాహ్ జమాఅత్ పక్షాన త్వరలో గొప్ప సంకేతాలను చూపించుగాక.

❖❖❖

---

**(1వ పేజి తరువాత)** కల్గిస్తుందని, ఇదే సంపూర్ణ స్థాయి అనే విషయం అతనిపై స్పష్టమవుతుంది. ఫలితముగా ఆ స్థాయి అతని నుండి జారిపోతుందనే ఆలోచనను కూడ అతడు భరించలేడు. తనకు దక్కిన అట్టి సాన్నిత్యపు స్థాయి, ఎలాంటి ఆలసత్వం వలన జారిపోకూడదని , ఆ స్థాయిని నిలుపుకోవడం కోసం నిరంతరం కృషి చేస్తుంటాడు, అన్ని రకాలుగా తగిన జాగ్రతలు పాటిస్తాడు. ఈ విశిష్టత యొక్క రెండవ భాగంలో వయఖాఫూన సూఅల్ హిసాబ్ అని పేర్కొనడం జరిగింది. అనగా ఒకవైపు అతనికి అల్లాహ్ సామీప్యపు స్థాయిని కాపాడుకోవాలనే చింతన ఉండగా, మరోవైపు అతనికి దక్కినటు వంటి స్థాయి అనగా దేవుని దాసులతో కరుణా ప్రపూర్ణతో వ్యవహరించు స్థాయి ఏదేని ఆలసత్వం వలన ఎక్కడ చేజారి పోతుందో, ఎక్కడ తాను అల్లాహ్ ఆగ్రహానికి గురిఅవుతానో అనే భయం కూడ పట్టుకుంటుంది. మొదటి రెండు విశిష్టతలలో అల్లాహ్ సామిప్యపు అనుబంధంను ప్రాధానమైనదిగా, అల్లాహ్ ప్రాణుల పట్ల కరుణా ప్రపూర్ణతో వ్యవహరించడంను దాని ప్రతిఫలంగా నిర్ధారించడం జరిగింది. మూడవ ఆధారంలో అందుకు అనుగుణముగానే, అల్లాహ్ సామిప్యతను కోల్పోవు ఆలోచనకు భీతి అనే పదాన్ని మరియు దేవుని దాసుల సామిప్యతను కోల్పోవు ఆలోచనకు భయం అనే పదాన్ని ఉచ్చరించడం జరిగింది. ఎందుకనగా ఒక నిర్థిష్ట (దైవ) ఉనికిని గూర్చి భయ పెట్టడం జరిగింది కావున మొదట పేర్కొనబడిన పదం (భీతి) ఆ విషయాన్ని సూచిస్తుంది. కాని భయం అనే పదాన్ని ఒక నిర్థిష్ట ఉనికి కోసం తప్పకుండా ఉచ్చరించాలని ఏమి ఉండదు. నిజానికి కొన్ని సార్లు ఏదేని వస్తువు నుండి పారిపోవలసి వచ్చినప్పుడు కూడ ఈ పదాన్ని ఉచ్చరించడం జరుగుతుంది. మరికొన్నిసార్లు నిర్థిష్ట ఉనికి ఆగ్రహాన్ని గుర్తు చేయడం కోసం కూడ ఉచ్చరించడం జరుగుతుంది.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 5, పేజి 54)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

# జుమా ప్రసంగము

ఒకటి సరయ్యా కైస్ బిన్ సాద్ బిన్ ఉబాదా. ఈ దండయాత్ర హిజ్రీ ఎనిమిదవ సంవత్సరంలో సదాతెగ వైపు జరిగింది. మహా ప్రవక్త (స) జి'రానా నుండి మదీనాకు తిరిగి వచ్చిన తరువాత, ఆయన సల్లం ఇస్లాం ధర్మం వైపు ఆహ్వానించడానికి వివిధ ప్రాంతాలకు సైన్యాలను పంపారు.

---

ఈ దండయాత్ర హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం ముహర్రం మాసంలో హజ్రత్ ఉయైనా బిన్ హిస్న్ నాయకత్వంలో బనూ తమీమ్ తెగ వైపు జరిగింది. ఈ సంఘటన నేపథ్యం ఇట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంహజ్రత్ బిషర్ బిన్ సుఫ్యాన్‌నుఖుజాఅహ్ తెగలోని బనూ కఅబ్ శాఖ వైపుసదఖాత్ (అనగా జకాత్ ధనం) వసూలుచేయడానికి పంపారు.

---

మరల సరయ్యా కత్బా బిన్ ఆమిర్ గురించి కూడా ప్రస్తావన గలదు. ఇది హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం సఫర్ మాసంలోజరిగింది. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకత్బా బిన్ ఆమిర్ను 20 మందితో కలిపి ఖస్అమ్ తెగ వైపు పంపారు. ఒక కథనం ప్రకారం, వారిని యెమెన్ మార్గంలో, తిహామా ప్రాంతంలో ఉన్నకబాలాసమీపంలో పంపారు.

---

జెద్దావైపు జరిగిన సరయ్యా హజ్రత్ అల్కమా బిన్ ముజజ్జిజ్ ప్రస్తావన గలదు. ఇబ్న్ సాద్ రాసిన దాని ప్రకారం, ఈ దండ యాత్ర హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం రబీఉస్సానీ (లేదా కొందరి కథనం ప్రకారం సఫర్ మాసంలో) జరిగింది. దీని నేపథ్యం ఏమనగా ఇథియోపియాకు చెందిన కొంతమంది యుద్ధవీరులు జద్దా తీరంలో దిగారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందింది.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ క్రీ.శ 10 అక్టోబర్ 2025, ( 10 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

మక్కా విజయం తరువాతప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చిన తర్వాత కూడా కొన్ని సైనిక దండయాత్రలు సంభవించినవి, వాటి గురించి నేను ప్రస్తావింతును.

ఒకటి సరయ్యా కైస్ బిన్ సాద్ బిన్ ఉబాదా. ఈ దండయాత్ర హిజ్రీ ఎనిమిదవ సంవత్సరంలో సదాతెగ వైపు జరిగింది. మహా ప్రవక్త (స) జి'రానా నుండి మదీనాకు తిరిగి వచ్చిన తరువాత, ఆయన సల్లం ఇస్లాం ధర్మం వైపు ఆహ్వానించడానికి వివిధ ప్రాంతాలకు సైన్యాలను పంపారు. అందులో భాగంగా, ఆయనసల్లంయెమెన్ రాజధాని అయిన సనావైపు ముహాజిర్ బిన్ అబీ ఉమయ్యాను మరియుహద్రమౌత్వైపు జియాద్ బిన్ లబీద్‌ను పంపారు. ఇందుకు ఒక సైన్యాన్ని సిద్ధం చేసి, దానికి నాయకుడిగా కైస్ బిన్ సాద్ను నియమించారు. దైవ ప్రవక్త (స)400 మందిసైనికులతో కైస్ బిన్ సాద్‌ను పంపారు, వారు యెమెన్‌లోనిసదా తెగవారికి ఇస్లాం ఆహ్వానం అందిచడానికి. మరొక కథనం ప్రకారం, ప్రవక్త (స) వారిని సదా తెగ వారితో పోరాడమని ఆదేశించారు. ఈ రెండో కథనం నిజమైతే, కానీ మొదటిది మరింత సరైనదిగా అనిపిస్తుంది, అయితే ఒకవేళ రెండోది నిజమైతే, ఆ తెగ వైపు నుండి ముస్లింలకు హాని కలిగించే వార్తలు వచ్చి ఉండవచ్చు, అందుకే మహా ప్రవక్త (స) ఈ చర్య తీసుకున్నారు. పవిత్ర ప్రవక్త (స) ఈ సైన్యం కోసంఒక తెలుపు జెండామరియుఒక నలుపు పతాకాన్నికైస్ బిన్ సాద్‌కు అప్పగించినట్లు రాసి ఉంది. వారుఖినా' లోయకు ఒక వైపు శిబిరం వేశారు. ఈ ఖినా' లోయ అనేది మదీనా మరియు ఉహద్ మధ్య ఉన్న మదీనాలోని మూడు ప్రసిద్ధ లోయలలో ఒకటి. హజ్రత్ కైస్, ఖజ్రజ్ తెగ నాయకుడు హజ్రత్ సాద్ బిన్ ఉబాదా (రజియల్లాహు అన్హు) కుమారుడు. హజ్రత్ కైస్ బిన్ సాద్ గొప్ప అనుచరులలో ఒకరిగా పరిగణించబడతారు. మక్కా విజయం సమయంలో, మహా ప్రవక్త (స) హజ్రత్ సాద్ బిన్ ఉబాదా నుండి జెండాను తిరిగి తీసుకున్నప్పుడు, దానిని ఆయన కుమారుడైన ఈ కైస్‌కే ఇచ్చారు. ఆయన గొప్పవివేకవంతుడిగా, ధైర్యవంతుడైన అశ్వికుడిగా పరిగణించబడే వారు. దయ, దాతృత్వంలో కూడా చాలా ప్రసిద్ధి చెందారు.

హజ్రత్ కైస్ ఖినా' లోయలో శిబిరం వేసి ఉండగా, సదా తెగకు చెందిన ఒక వ్యక్తి, జియాద్ బిన్ హారిస్అటుగా వెళ్లాడు. అతను కొన్నాళ్ల క్రితమే ఇస్లాంను స్వీకరించాడు. తన తెగపై ఈ సైన్యం దాడి చేయబోతోందని అతనికి తెలిసినప్పుడు, అతనికి ఆశ్చర్యం కలగలేదు. బహుశా, తన తెగ వారు ముస్లింలకు హాని కలిగించాలని చూస్తున్నారని, దానికి ప్రతిస్పందనగా ఈ సైన్యం వస్తుందని అతనికి తెలిసి ఉండవచ్చు. ఏదేమైనా, తన తెగపై దాడి జరగబోతోందని చూసిన తరువాత, అతను నేరుగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి, తాము పంపిన సైన్యాన్ని వెనక్కి పిలవాలనిఅభ్యర్థించాడు. తాను తన తెగ పట్ల హామీ ఇస్తానని, వారు ఇస్లాంను స్వీకరిస్తారని వాగ్దానంచేశాడు. ఆ హామీ ఏమిటంటే, వారు ముస్లింలపై దాడి చేయరు, హాని తలపెట్టరు, మరొక విషయం ఏమనగా వారు నెమ్మదిగా ఇస్లాంను అంగీకరిస్తారు. మహా ప్రవక్త (స) అతని మాటను అంగీకరించి, సైన్యాన్ని వెనక్కి పిలిచారు. దీని ద్వారా కూడా ఈ విషయం స్పష్టమవుతుంది: అనగా ఆయన సల్లం ప్రాంతాన్ని జయించడానికి లేదా తెగను అణచి వేయడానికి సైన్యాన్ని పంపలేదు, కానీఇస్లాం సందేశాన్ని చేరవేయడానికి, ముస్లింలకు రక్షణ కల్పించడానికిపంపారు. హజ్రత్ జియాద్ బిన్ హారిస్ వాగ్దానం చేసిన విధంగానే, వారు దానిని ఆచరించారు, కాలక్రమేణా వారి తెగ ప్రజలు ఇస్లాంను స్వీకరిస్తూ వచ్చారు. ఒకవేళ కేవలం బలవంతంగా ముస్లింలుగా మార్చడం లక్ష్యమైతే, నెమ్మదిగా అర్థం చేసుకుని ఇస్లాంను స్వీకరించడానికి అనుమతి ఉండేది కాదు. వెంటనే, "ఇస్లాంను అంగీకరించండి లేదా ఖడ్గ పోరాటానికి సిద్ధపడండి" అని చెప్పేవారు. ఏదేమైనా, ఆ తరువాత నెమ్మదిగా ఉపదేశించినప్పుడు, వారు ఇస్లాంను కూడా స్వీకరించారు. ఎందుకంటే, దాడి చేయడం, బలవంతంగా ముస్లింలను చేయడం ఇస్లాం బోధనలకు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చర్యలు, సంప్రదాయానికి కూడా విరుద్ధం. వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత, దైవ ప్రవక్త (స)హజ్రత్ జియాద్‌ను వారి నాయకుడిగా నియమించారు, వారి తెగకు ఒక భద్రతా పత్రం కూడా రాసిచ్చారు.

(شرح العلامة الزرقانی علی المواهب اللدنیه جلد 4 صفحہ 28-29 دارالکتب العلمیة 1996ء)

(سبل الهدیٰ والرشاد، جلد6 صفحہ 349-350، جلد5 صفحہ 222 دارالکتب العلمیة 1993ء)(نور الیقین فی سیرة سید المرسلین صفحہ 247 المکتبة العصریة للطباعة والنشر 2000ء)(فرہنگ سیرت صفحہ 239 زوار اکیڈمی پبلیکیشنز کراچی 2003ء)(دائرہ معارف سیرت محمد رسول اللہ ﷺ جلد9 صفحہ 387 تا 389 بزم اقبال، لاہور)

ముస్లిం అయిన వారికి భద్రతా పత్రం రాసి ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కాబట్టి, వారిలో కొందరు ముస్లింలు కాలేదు కాబట్టే ఆయన దానిని రాసి ఇచ్చారు.

బనూ తమీమ్ వైపు హజ్రత్ ఉయైనా బిన్ హిస్న్ ఫజారీ దండయాత్ర (సరయ్యా) ప్రస్తావన కూడా లభిస్తుంది.

ఈ దండయాత్ర హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం ముహర్రం మాసంలో హజ్రత్ ఉయైనా బిన్ హిస్న్ నాయకత్వంలో బనూ తమీమ్ తెగ వైపు జరిగింది. ఈ సంఘటన నేపథ్యం ఇట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంహజ్రత్ బిషర్ బిన్ సుఫ్యాన్‌నుఖుజాఅహ్ తెగలోని బనూ కఅబ్ శాఖ వైపుసదఖాత్ (అనగా జకాత్ ధనం) వసూలుచేయడానికి పంపారు. ఈ ప్రజలుసఖ్యామరియుబనూ తమీమ్ప్రాంతాల మధ్య నివసించేవారు. హజ్రత్ బిషర్ బిన్ సుఫ్యాన్ ఆదేశం మేరకు, బనూ ఖుజాఅహ్ ధనం నలువైపుల నుండి ఆయన వద్దకు పోగవడం మొదలైంది. ముస్లింలు కానిబనూ తమీమ్వారికి ఈ ధనం చాలా ఎక్కువ అనిపించింది, అందువల్ల వారు, "ఇతను అన్యాయంగా మా ధనాన్ని ఎందుకు తీసుకుంటున్నాడు?" అని అనుకుంటూ తమఖడ్గాలు తీశారు. బనూ ఖుజాఅహ్ వారు, "మేము ఇస్లాం ధర్మాన్ని స్వీకరించాము, ఇది మా ధర్మ ఆదేశం, మేము ఇస్తున్నాము, మీకెందుకు ఇబ్బంది?" అని అన్నారు. కానీ బనూ తమీమ్ వారు, "ఈ బిషర్ బిన్ సుఫ్యాన్ ఏ ఒక్క ఒంటెను కూడా తాకలేడు!" అని అన్నారు. ఈ తగాదా, యుద్ధ వాతావరణాన్ని చూసి, హజ్రత్ బిషర్ బిన్ సుఫ్యాన్ఎలాంటి వసూలు చేయకుండానేఅక్కడి నుండి వెనక్కి వచ్చేశారు. ఈ విషయంబనూ ఖుజాఅహ్వారికి చాలా బాధ కలిగించింది. బనూ ఖుజాఅహ్ వారు బనూ తమీమ్ వారిపై దాడి చేసి, వారిని అక్కడి నుండి తరిమివేస్తూ, "మీతో మాకు బంధుత్వం లేకపోతే, మీరు మీ పట్టణాలకు చేరుకునేవారు కాదు" అని అన్నారు. "మీరు చేసిన ఈ పనివల్ల, మీరు జకాత్ ఇవ్వకపోవడంవల్ల, మీరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిని నిర్లక్ష్యం చేసి, మా ధనం నుండి జకాత్ వసూలు చేయకుండా ఆపడంవల్ల, మాకు కచ్చితంగా ప్రవక్త (స)

వైపు నుండి ఏదో ఒక పరీక్ష ఎదురవుతుంది" అని కూడా అన్నారు.

మరోవైపు, హజ్రత్ బిషర్ బిన్ సుఫ్యాన్ రజియల్లాహు అన్హుదైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, పరిస్థితుల గురించి వివరించారు. అప్పుడు మహా ప్రవక్త (స), "ఈ తెగకు ఎవరు బుద్ధి చెబుతారు?" అని అడిగారు. వెంటనేహజ్రత్ ఉయైనా బిన్ హిస్న్ ముందుకొచ్చి "నేను" అన్నారు.పవిత్ర ప్రవక్త (స)హజ్రత్ ఉయైనా బిన్ హిస్న్‌ను50 మంది అరబ్ అశ్విక దళంతోబనూ తమీమ్ వైపు పంపారు. ఇందులో ముహాజిర్‌లు లేదా అన్సార్‌లలో ఒక్కరు లేకుండిరి. ఉయైనా తన సహచరులతో బయలుదేరారు. వారు రాత్రిపూట ప్రయాణించి, పగలు దాక్కునేవారు. చివరకు వారు బనూ తమీమ్ వారు నివసించే, తమ పశువులను మేపుతున్నఎడారిప్రాంతానికి చేరుకున్నారు.బనూ తమీమ్ వారు ఈ సైన్యాన్ని చూసినప్పుడు, వారుఅన్నీ వదిలివేసి అక్కడి నుండి పారిపోయారు. వారిలో11 మంది పురుషులు, 11 మంది స్త్రీలు మరియు 30 మంది పిల్లలు బందీలుఅయ్యారు. వారిని మదీనాకు తీసుకువచ్చి, మహా ప్రవక్త (స) ఆదేశాల మేరకుహజ్రత్ రమ్లా బిన్త్ హారిస్‌ఇంట్లో ఉంచారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 212, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)**

కొంతకాలం తర్వాత, బనూ తమీమ్ తెగకు చెందిన80 లేదా 90 మంది ముఖ్య నాయకులతోకూడిన ఒక ప్రతినిధి బృందం దైవ ప్రవక్త (స) సేవలో హాజరయ్యింది. ఈ ప్రతినిధి బృందంలో ఆ తెగకు చెందిన కొంతమందిగొప్ప కవులు, వక్తలుకూడా ఉండిరి.ప్రజలుజుహర్ నమాజ్కోసం దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కొరకు ఎదురుచూస్తున్న సమయంలో వీరంతా మస్జిద్‌లోకి వచ్చారు. మహా ప్రవక్త (స) ఆలస్యం చేస్తున్నారని భావించి, వారిలో కొందరుప్రవక్త (స) గది దగ్గరకు వెళ్లిపెద్ద స్వరంతోకేకలు వేస్తూ, "ఓ ముహమ్మద్ (స)! మాతో చారచిండానికి బయటకు రండి!" అని అన్నారు.దైవ ప్రవక్త (స) బయటకు వచ్చి వారితో మాట్లాడారు. ఆ తరువాత, వారు (స) జుహర్ నమాజ్ చేయించారు. నమాజ్ పూర్తయ్యాక మస్జిద్ ప్రాంగణంలో కూర్చున్నారు.ప్రతినిధి బృందం నాయకుడు, "మేము కవిత్వం, ప్రసంగంలో ముందున్న కారణంగా మీతోపోటీ పడాలని అనుకుంటున్నాము. అంటే, ఏ తెగకు చెందిన వక్త మరియు కవి గొప్పవారో తేల్చుకుందాం. మా వక్తలపై, మా కవులపై మాకుగర్వం ఉంది" అని అన్నారు.దైవ ప్రవక్త (స) బదులిస్తూ, "కవిత్వం, ప్రసంగంలో పోటీ పడటంనా ప్రవక్తుత్వ ఉద్దేశం కాదు. నేను నా కవిత్వాన్ని, ప్రసంగాన్ని గర్వంగా చెప్పడానికి రాలేదు. నా లక్ష్యం ప్రజలను అల్లాహ్ వైపు తీసుకురావడమే. కానీ, మీరు వచ్చిన ఉద్దేశం ఇదే అయితే, మీ కళను ప్రదర్శించండి. మీకు ఇష్టమైతే, అలా చేయండి. మేము దానికి సమాధానం ఇస్తాము" అన్నారు.ప్రతినిధి బృందం వారు తమ వక్తఅతారిద్ బిన్ హాజిబ్‌ను ముందుకు పంపారు. అతను ప్రసంగించాడు. దైవ ప్రవక్త (స) దానికి సమాధానం ఇవ్వడానికి హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమ్మాస్‌ను ఆదేశించారు. ఆయన అతారిద్ ప్రసంగానికి దీటుగా, దానిపై ఆధిపత్యం వహించే విధంగా గొప్ప ప్రసంగం చేశారు.

**(తారిఖుల్ ఖమీస్, సంపుటి 3, పేజి 4, బఅస అయాన బిన్ హసన్ ఇలా బనీ తమీమ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2009)**

ఆ సమయంలో హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (కవి) ఆ సభలో లేరు, దైవ ప్రవక్త (స) ఆయనను పిలిపించారు.ఆ తరువాత, ప్రతినిధి బృందం కవిజిబర్కాన్ బిన్ బదర్తన కవిత్వాన్ని వినిపించాడు. అప్పుడు మహా ప్రవక్త (స) హజ్రత్ హస్సాన్‌ను పిలిచి, ఆ కవిత్వానికి బదులుగా తన కవిత్వాన్ని వినిపించమని ఆదేశించారు. హజ్రత్ హస్సాన్ దానికి తక్షణమే సమాధానం ఇచ్చారు.

**(సీరత్ ఇబ్నే కసీర్, కితాబుల్ వఫూదుల్ వారిదైన్ ఇలా రసూలుల్లాహ్, సంపుటి 4, పేజి 81, దారుల్ మఅరిఫ్ 1976) (అల్ బిదాయతు వన్నిహాయతు సంపుటి 5, పేజి 45-46, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2001)**

హజ్రత్ హస్సాన్ ముగించిన తరువాత, ప్రతినిధి బృందం వారు పరస్పరం కలిసి కూర్చుని, వారితో వచ్చినఅక్రా బిన్ హాబిస్, తన సహచరుల ముందు ఎలాంటి మొహమాటం లేకుండా ఇలా వ్యాఖ్యానించారు: "వీరి వక్త మన వక్త కంటే గొప్పవాడు, వీరి కవి మన కవి కంటే చాలా గొప్పవాడు. వీరు మా కంటే చాలా ముందున్నారు!" తరువాత, ఆ ప్రజలు తమ చర్చలు ముగించుకుని, ఇస్లాంను స్వీకరించారు. కొన్ని కథనాల ప్రకారం, హజ్రత్ అక్రా బిన్ హాబిస్ కొన్నాళ్ల క్రితమే ఇస్లాంను స్వీకరించారు కానీ ఇప్పుడు ఈ ప్రతినిధి బృందంతో మళ్ళీ వచ్చారు.

బనూ తమీమ్ వారు ఇస్లాం స్వీకరించిన తరువాత, ప్రవక్త (స) వారి బందీలను తిరిగి అప్పగించారు, వారందరినీ బహుమతులు, గౌరవాలతో సత్కరించారు. ఒక కథనం ప్రకారం, ప్రతినిధి బృందంలోని ప్రతి వ్యక్తికి 500 దిర్హమ్‌లు బహూకరించారు.

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**(తారీఖు తిబ్రీ, సంపుటి 2, పేజి 190, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1987) (ఉసదుల్ ఘాబా, సంపుటి 1, పేజి 264, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003) (దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 403, బజమే ఇక్బాల్ లాహోర్)**

ఈ ప్రతినిధి బృందంలో ఉన్నఅతారిద్ బిన్ హాజిబ్, ఇస్లాం స్వీకరించిన తరువాత, దైవ ప్రవక్త (స)కుఒక దుప్పటిని కానుకగాసమర్పించారు. ఈ దుప్పటిని అతనికికిస్రా (అనగా పర్షియా రాజు) ఇచ్చి ఉండెను. ఇది బంగారు పనితనంతో కూడిన చాలా ఉన్నత శ్రేణి పట్టు దుప్పటిఅని చెబుతుంటారు. అనుచరులు రజియల్లాహు అన్హుమ్ ఆ దుప్పటి నాణ్యతను, మెత్తదనాన్ని చూసి చాలా ఆశ్చర్యపోయారు, దానిని తమ చేతులతో తాకి చూశారు. అనుచరుల ఈ స్పందనను చూసి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీరు ఈ దుప్పటికి ఇంత ఆశ్చర్యపోతున్నారా? స్వర్గంలో సాద్ దుప్పట్లు దీని కంటే చాలా మృదువుగా,ఎంతో మెరుగ్గా ఉంటాయి."

( صحیح بخاری کتاب الھبہ باب قبول الھدیۃ من المشرکین روایت 2615 ) ( صحیح مسلم کتاب فضائل الصحابہ باب من فضائل سعد بن معاذ روایت 6348 ) ( سنن الترمذی کتاب المناقب باب مناقب سعد بن معاذؓ حدیث نمبر 3847 )

(اسد الغابہ جلد 4 صفحہ 40 دار الکتب العلمیۃ 2003ء)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు కూడా ఈ సంఘటనపై ఒక సాధారణ రీతిలో వ్యాఖ్యానించారు. ఆయన ఇలా అన్నారు:"కొంత కాలం తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక ప్రాంతం నుండి కొన్నిపట్టు వస్త్రాలు కానుకగావచ్చినప్పుడు, కొంతమందిఅనుచరులు రజియల్లాహు అన్హుమ్ వాటిని చూసి, వాటి మెత్తదనం, మృదుత్వాన్ని చూసి గొప్ప ఆశ్చర్యంతో ప్రస్తావిస్తూ, దానినిఅసాధారణమైన వస్తువుగాభావించారు.అప్పుడు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీరు వీటి మెత్తదనానికి ఆశ్చర్యపోతున్నారా? దేవుడి ప్రమాణంగా చెబుతున్నాను, స్వర్గంలో సాద్ దుప్పట్లు వీటి కంటే చాలా మృదువుగా, ఎంతో మెరుగ్గా ఉంటాయి."దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాట ఒకసంజ్ఞ రూపంలో ఉంది. దీని ద్వారా, సాద్‌కు స్వర్గంలో లభించేఆ సుఖ స్థానంవైపు దృష్టి మళ్లించడం ఉద్దేశించబడింది. లేకపోతే, పవిత్ర ఖురాన్, హదీసుల నుండి మనకు తెలిసిన ప్రాథమిక సూత్రం ఏమిటంటే, స్వర్గంలోని ఆనందాలను ఈ ప్రపంచంలోని ఆనందాలతో పోల్చలేము, స్వర్గంలోని ఆనందాలను మన పరిభాష ప్రకారంభౌతికమైనవిగా కూడా పిలవలేము.నిజం ఏమిటంటే, పవిత్ర ఖురాన్, హదీసులలో చెప్పబడిన పదాలు, ఆ ఆనందాల పరిపూర్ణతనుకేవలంఉపమానాలు, పోలికల రూపంలో మాత్రమే సూచించడానికి ఉద్దేశించబడ్డాయి.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 614-615)**

మరల సరయ్య కత్బా బిన్ ఆమిర్ గురించి కూడా ప్రస్తావన గలదు. ఇది హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం సఫర్ మాసంలోజరిగింది.పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకత్బా బిన్ ఆమిర్ను 20 మందితో కలిపి ఖస్అమ్ తెగ వైపు పంపారు. ఒక కథనం ప్రకారం, వారిని యెమెన్ మార్గంలో, తిహామా ప్రాంతంలో ఉన్నకబాలాసమీపంలో పంపారు. కబాలా మరియు మక్కా మధ్య ఎనిమిది రోజుల ప్రయాణ దూరం అనగా సుమారు 156 మైళ్ల దూరం ఉంది. మరొక కథనం ప్రకారం, వారినిబీషాసమీపంలో పంపారు.దైవప్రవక్త (స) అకస్మాత్తుగా వారిపై దాడి చేయమనివారిని ఆదేశించారు. దీనిని బట్టి ఆ ప్రజలు కచ్చితంగా అల్లర్లు సృష్టిస్తున్నారని తెలుస్తుంది.దారిలో, వారొక వ్యక్తిని పట్టుకున్నారు. వారు అతనిని విచారించగా, అతను తనను తానుమూగవాడిగాచూపించుకున్నాడు. కానీ, ముస్లిం సైన్యం ఆ తెగకు దగ్గరగా చేరుకోగానే, అతను గట్టిగా అరుస్తూ తన తెగను హెచ్చరించడానికి ప్రయత్నించాడు. ఈ మోసం కారణంగా, అనుచరులుఅతన్ని చంపారు.తెగ ప్రజలు కొంతఅప్రమత్తంగాఉండటం వలన, రాత్రి అయ్యే వరకు వేచి చూశారు. చీకటి పడగానే, ముస్లింలు వారిపైదాడిచేశారు. తీవ్ర పోరాటం జరిగింది, ఇరు పక్షాలలో చాలా మంది గాయపడ్డారు, శత్రు తెగకు చెందినచాలా మంది మరణించారు.హజ్రత్ కత్బా యుద్ధపు సొమ్ముగా ఒంటెలు, మేకలు మరియు స్త్రీలనుమదీనా వైపు తీసుకువచ్చారు. ఖుమ్స్ తీసివేసిన తరువాత, ప్రతి సైనికుడి వాటాలోనాలుగు ఒంటెలు లేదా నలభై మేకలు దక్కాయి.

(ماخوذ از معجم البلدان جلد 2 صفحہ 10-11 دار الکتب العلمیۃ بیروت)

(فرہنگ سیرت صفحہ 226 زوار اکیڈمی پبلیکیشنز کراچی 2003ء) (سبل الھدیٰ والرشاد جلد 6 صفحہ 214 دار الکتب العلمیۃ 1993ء) (شرح العلامۃ الزرقانی علی المواھب اللدنیہ جلد 4 صفحہ 40-41 سریہ قطبہ الی خَثْعَم، دار الکتب العلمیۃ بیروت 1996ء) (الطبقات الکبریٰ لابن سعد، جلد 1 صفحہ 460، مطبع دار الفکر بیروت، ایڈیشن 2012ء)

(تاریخ الخمیس جلد 3 صفحہ 5-6 بعث قطبہ بن عامر الیٰ خثعم، دار الکتب العلمیۃ بیروت 2009ء)

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu,***

ఏదేమైనా, వారిఅల్లర్లను, కుతంత్రాలను ఆపడానికిఈ దాడి చేయవలసి వచ్చింది.

జహ్హాక్ బిన్ సుఫ్యాన్ కిలాబీ దండయాత్ర గురించి ప్రస్తావన గలదు. ఇది బనూ కిలాబ్ తెగ వైపు, హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం రబీయుల్ అవ్వల్ మాసంలో జరిగింది.దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంహజ్రత్ జహ్హాక్ బిన్ సుఫ్యాన్ కిలాబీని ఖిర్తా ప్రాంతంలో ఉన్న, వారి సొంత తెగబనూ కిలాబీ వైపు పంపారు. ఖిర్తా అనేది బనూ బకర్ లోని ఒక శాఖ, ఇది మదీనా నుండి ఏడు రోజుల ప్రయాణ దూరంలో నివసించేది. జిహ్హాక్, అతని అనుచరులు నజ్ద్ ప్రాంతంలోని జుల్ జల్లావా వద్ద వారిని కలిశారు. వారు ఇస్లాం సందేశాన్ని అందించారు, కానీ ఆ తెగ ప్రజలు నిరాకరించారు, తద్వారా పరిస్థితి పోరాటంవరకు దారితీసింది. ముస్లింలు ఖిర్తా ప్రజలను ఓడించి, యుద్ధంలో లభించిన ధనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

(فرہنگِ سیرت صفحہ 233 زوار اکیڈمی پبلی کیشنز کراچی 2003ء)(سبل الھدیٰ والرشاد جلد 6 صفحہ 215 دار الکتب العلمیہ بیروت 1993ء)

(تاریخ الخمیس جلد 3 صفحہ 6 بعث الضَّحَّاك بن سفيان الكلابى الى بنى كلاب - دار الکتب العلمیہ بیروت 2009ء)

ఈ దండయాత్రకు సంబంధించి విశ్వాసాన్ని పెంచే ఒక సంఘటన కూడా ఉంది. సల్మా బిన్ ఖిర్తా అనే అవిశ్వాసుడు, శత్రువుల నాయకులలో ఒకడు. అయితే, అతని కుమారుడు అసీద్ బిన్ సల్మా, అప్పటికే ముస్లిం అయి, ముస్లిం సైన్యంలో చేరి ఉన్నాడు.శత్రువులు ముస్లింల దాడిని తట్టుకోలేక పారిపోయినప్పుడు, అందులో హజ్రత్ అసీద్ తండ్రి సల్మాకూడా ఉండెను. అసీద్ తన తండ్రిని వెంబడించాడు. తన ప్రాణాలు రక్షించుకోవడానికి, ఆ తండ్రి తన గుర్రంతో సహా నీటిలోకి దూకాడు. అసీద్ కూడా అతని వెనుక వెళ్లి, తన తండ్రిని నరకం నుండి కాపాడాలని మళ్లీ ఇస్లాం ఆహ్వానాన్ని అందించాడు. కానీ బదులుగా తండ్రి తన కుమారుడిని దూషించడం ప్రారంభించాడు. తన తండ్రి తన అహంకారం, తిరుగుబాటు వైఖరిపై స్థిరంగా ఉన్నాడని అసీద్ చూసినప్పుడు, అతను తన తండ్రి గుర్రం కాళ్లను నరికేశాడు, మరొక వ్యక్తి వచ్చి అతనిని చంపేశాడు.

**(దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 426-427బజమే ఇక్బాల్ లాహౌర్)**

అయితే, దీనికి సంబంధించి మరొక కథనం కూడా ఉంది: ఈ కథనం ప్రకారం, అసీద్ మదీనాకు వచ్చి ఇస్లాం స్వీకరించిన తరువాత, అతని వృద్ధ తండ్రి అతనికి ఒక లేఖ రాశాడు. ఆ లేఖలో కొన్ని కవితలుఉండెను, వాటిలో తన వృద్ధాప్యంలో తన కుమారుడి అవిధేయత గురించి ఫిర్యాదు చేశాడు, ఇస్లాం స్వీకరించినందుకు కుమారుడిని నిందించాడు. "నీ వృద్ధ తండ్రిని వదిలి, ఇస్లాంను స్వీకరించడానికి కారణమైన ఆ విషయాలు ఏమిటి?" అని కూడా రాశాడు. అసీద్ తన తండ్రి లేఖను చూసి, మహా ప్రవక్త (స) వద్దకు వచ్చి, విషయం అంతా వివరించి, తన తండ్రికి జవాబు రాయడానికి అనుమతి అడిగాడు. పవిత్ర ప్రవక్త (స) ఆదేశం మేరకు, అసీద్ తన తండ్రికిప్రచార సందేశంతో కూడిన లేఖరాశారు. ఆ లేఖను చదివిన తరువాత, అతని తండ్రి కూడాఇస్లాంను స్వీకరించారు. ఈ కథనం కూడా ఈ సంఘటనకు సంబంధించి ప్రచారంలో ఉంది.

**(ఉసదుల్ ఘాబా, సంపుటి 1, పేజి 253-254, ఉసయ్యద్ బిన్ సల్మా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2003)**

తరువాత, జెద్దావైపు జరిగిన సరయ్యా హజ్రత్ అల్కమా బిన్ ముజజ్జిజ్ ప్రస్తావన గలదు. ఇబ్న్ సాద్ రాసిన దాని ప్రకారం, ఈ దండ యాత్ర హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం రబీఉస్సానీ (లేదా కొందరి కథనం ప్రకారం సఫర్ మాసంలో) జరిగింది. దీని నేపథ్యం ఏమనగా ఇథియోపియాకు చెందిన కొంతమంది యుద్ధవీరులు జద్దా తీరంలో దిగారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందింది. కొన్ని కథనాల ప్రకారం, వారు మక్కా ప్రజలపై దోపిడీకి పాల్పడాలని అనుకున్నారు. మరొక పుస్తకంలో, వారు సముద్రాన్ని దాటి వచ్చి ముస్లింలకు హాని కలిగించడానికి ప్రయత్నించారని రాసి ఉంది. జద్దా నేటికీ పవిత్ర మక్కాకు పశ్చిమ సముద్ర తీరంలో ఉన్న ఒక పెద్ద నగరం. హిజాజ్ ప్రాంతంలో ముఖ్యమైన నగరం. మక్కా మరియు జద్దా మధ్య 75 కిలోమీటర్ల దూరం ఉండగా, మదీనా నుండి జద్దాకు సుమారు 250 మైళ్ల దూరం ఉంది.

మహా ప్రవక్త (స) హజ్రత్ అల్కమాను 300 మందికి నాయకునిగా నియమించి పంపారు. జద్దా తీరంలో దిగిన ఇథియోపియా ప్రజలకు హజ్రత్ అల్కమా రాక గురించి తెలియగానే, వారు తమ పడవలలో ఎక్కి సముద్రంలోకి పారిపోయారు. హజ్రత్ అల్కమా ఒక ద్వీపం వరకు వారిని వెంబడించారు.ఈ యాత్రలో చెప్పుకోదగిన ఒక సంఘటన గురించి హజ్రత్ అబూ సఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఈ విధంగా వివరించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సైన్యానికి అల్కమా బిన్ ముజజ్జిజ్‌ను నాయకుడిగా నియమించారు, నేను కూడా ఆ సైన్యంలో ఉన్నాను. మేము గమ్యస్థానానికి చేరుకుని, మా పని పూర్తి చేసుకున్న తరువాత, తొందరగా తిరిగి వెళ్లడానికి ఒక బృందం తమ నాయకుడి నుండి అనుమతి అడిగింది. ఆయన వారికి అనుమతి ఇచ్చి, వారిపై అబ్దుల్లా బిన్ హుజాఫా సహ్మీని అమీర్‌గా నియమించారు. ఆయన స్వభావంలో హాస్యం ఉండేది. వారు మార్గంలో ఒకచోట ఆగి, చలి కాచుకోవడానికి వారుమంటను రాజేశారు.

సునన్ ఇబ్న్ మాజాలో ఈ విధంగా ఉంది. అబ్దుల్లా సహ్మీ, 'మీరు నా మాట విని, నాకు విధేయత చూపాల్సిన హక్కు మీకు లేదా?' అని అడిగాడు. వారు 'ఎందుకు లేదు, ఉంది!' అన్నారు. అతను, 'నేను మీకు ఏది ఆజ్ఞాపిస్తే, మీరు దానిని ఆచరిస్తారా?' అని అడిగాడు. వారు, 'అవును' అన్నారు.అప్పుడు అతను, 'మీరు ఈ మంటలో దూకాలని నేను మీకు ఆజ్ఞాపిస్తున్నాను!'అని అన్నాడు. కొంతమంది లేచి, దూకడానికి సిద్ధమయ్యారు. వారు నిజంగా దూకడానికి సిద్ధమవుతున్నారని అతనికి నమ్మకం కలగగానే, అతను, 'ఆగండి! నేను మీతో కేవలం పరిహాసం చేస్తున్నాను!' అని అన్నాడు. వారు తిరిగి వచ్చిన తరువాత, ప్రజలు ఈ విషయాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ప్రస్తావించారు. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: " మన్ అమరకుం మిన్‌హుం బిమఅసియ్యతి ల్లాహి ఫలా తుతీఉహూ "అనగా "మీకు ఆ అమీర్లలో ఎవరైనా అల్లాహ్ అవిధేయతకు (పాపానికి) ఆజ్ఞాపిస్తే, మీరు అతనికి విధేయత చూపవద్దు."

మరొక కథనంలో ఈ విధంగా ఉంది: మహా ప్రవక్త (స) ఇలా అన్నారు. " లా తఅత ఫీ మఅసియతిల్లాహి ఇన్నమా త్తఅతు ఫీ మఅరుఫి " అనగా అల్లాహ్ అవిధేయతలో విధేయత లేదు. విధేయత అనేది కేవలం మంచి విషయంలో మాత్రమే ఉంటుంది."

(ہمارے حضور ﷺ از اہلیہ ڈاکٹر سہراب انور صفحہ 411 دار الاشاعت)(دائرہ معارف سیرت محمد رسول اللہ ﷺ جلد 9 صفحہ 432 بزم اقبال، لاہور)(فرہنگِ سیرت صفحہ 86، زوار اکیڈمی پبلی کیشنز کراچی 2003ء)(Google Map)

(سبل الھدیٰ والرشاد جلد 6 صفحہ 216 دار الکتب العلمیہ بیروت 1993ء)(سنن ابن ماجہ کتاب الجہاد باب لاطاعة فى معصية الله حدیث 2863)(اللؤلؤ المکنون سیرت انسائیکلو پیڈیا جلد 9 صفحہ 410 مکتبہ دار السلام)

(تاریخ الخمیس جلد 3، صفحہ 7، بعث عَلْقَمَه بن مُجَزِّز الى الحبشة، دار الکتب العلمیہ بیروت 2009ء)

మరొక కథనంలో ఇలా రాసి ఉంది: ఈ సంఘటన మహా ప్రవక్త (స) సేవలో ప్రస్తావించ బడినప్పుడు, ఆయన చాలా కోపంగా ఇలా అన్నారు: " లౌ దఖలూహా మా ఖరజూ మిన్‌హా ఇలా యౌమిల్ ఖియామతి అత్తాఅతు ఫిల్ మఅరుఫి " అనగా ఒకవేళ వారు దానిలో ప్రవేశించి ఉంటే, వారు ప్రళయ దినం వరకు దాని నుండి బయటకు వచ్చేవాళ్లు కాదు. ఎందుకంటే విధేయత మంచి విషయంలోనే ఉంటుంది."

**(సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ సరియ్యా అబ్దుల్లాహ్ బిన్ హుజాఫి సహ్మీ కథణము సంఖ్య 4340)**

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) గారు కూడా ఈ సంఘటనను వివరిస్తూ, ఇస్లామి చట్టానికి విరుద్ధంగా ఉన్న విషయాలలో విధేయత చూపవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఒక అనూచరున్ని చిన్న సైన్యానికి నాయకుడిగా నియమించి పంపారు. మార్గంలో, అతను ఏదో ఒక మాట అన్నాడు, దానికి కొంతమంది అనుచరులు రజియల్లాహు అన్హుమ్ కట్టుబడలేదు. దీనికి ఆ నాయకుడుకోపగించుకుని, "పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మీపై అమీర్‌గా నియమించారు, 'నాచే నియమించబడిన అమీర్‌కు విధేయత చూపినవాడు నాకు విధేయత చూపినట్లే, అతని ఆజ్ఞను ధిక్కరించినవాడు నన్ను ధిక్కరించినట్లే' అని కూడా ఆయన సెలవిచ్చారు. నేను పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిని అయినప్పుడు, మీరు నా ఆజ్ఞను ఎందుకు ధిక్కరించారు?" అని అడిగాడు.దానికి అనుచరులు, "మేము మీకు విధేయత చూపిస్తాము" అని అన్నారు. అతను, "మంచిది, మీరు విధేయత చూపిస్తారో లేదో నేను చూస్తాను" అని అన్నాడు. వెంటనే, అతను మంటను రాజేయమని ఆజ్ఞాపించాడు. మంట బాగా మండటం ప్రారంభించినప్పుడు, అతను అనుచరులతో, "దానిలో దూకండి!" అని అన్నాడు. కొంతమంది అనుచరులు సిద్ధమై, దూకడానికి అప్పటికే తయారయ్యారు, కానీ మరికొందరు వారిని ఆపి, "విధేయత కేవలం షరీయత్ విషయాలలోనే ఉంటుంది. వారికి (అనగా నాయకుడికి) షరీయత్ గురించి తెలియక పోవచ్చు. ఈ విధంగా మంటలో దూకిప్రాణాలను అర్పించడం అన్యాయం, ఆత్మహత్య చేసుకోకూడదని అల్లాహ్ ఆదేశం ఉందని అన్నారు.ఈ విషయం పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో ప్రస్తావించ బడినప్పుడు, మంటలో దూకడం న్యాయం కాదని అన్న వారిని ఆయన సమర్థించారు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



**(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 19, పేజి 260–261, జుమా ప్రసంగం 22 ఏప్రిల్ 1938)**

ఫుల్స్ బనూ తయ్యో వైపు హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు దండయాత్ర గురించి కూడా ప్రస్తావన గలదు. ఇది హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం రబీ ఉస్సానీ మాసంలో జరిగింది. ఫుల్స్ అనేది నజ్ద్ ప్రాంతంలోని ఒక విగ్రహం, దీనిని బనూ తయ్యో తెగ ప్రజలు పూజించేవారు. వారు దీనికి కానుకలు, మొక్కుబడులతో పాటు ఆయుధాలను కూడా అర్పించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (ర.అ)ను 150 మంది అన్సార్లతో కూడిన సైన్యానికి నాయకత్వం అప్పగించి పంపారు. ఈ సైన్యంలో100 ఒంటెలు, 50 గుర్రాలుఉన్నాయి. బనూ తయ్య్ విగ్రహం ఫుల్స్‌ను కూల్చివేయడానికి వారిని పంపారు.ఈ సైన్యం ఒక ప్రత్యేకత ఏమిటంటే, హజ్రత్ అలీ (ర.అ) మినహా, మిగిలిన వారందరూ అన్సార్లే. ముహాజిర్‌లు మొదలైన వారు ఎవరూ లేరు. బనూ తయ్య్ అరబ్‌లోని ఒక ప్రసిద్ధ తెగ. ఈ ప్రజలు సిరియా సమీపంలో నివసించేవారు. మహా ప్రవక్త (స) ఈ దండయాత్ర కోసం హజ్రత్ అలీకి ఒక నల్లటి పెద్ద జెండామరొకటి తెల్లటి చిన్న పతాకాన్ని ఇచ్చారు. హజ్రత్ అలీ (ర.అ) ఉదయం పూట దాడి చేసి, వారి విగ్రహం ఫుల్స్‌ను ధ్వంసం చేశారు. చాలా మంది ఖైదీలు, పశువులను స్వాధీనం చేసుకున్నారు.

**(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పేజి 124, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ మొదటి ముద్రణ, 1990) (దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 435, బజమే ఇక్బాల్ ) (లూలూఉల్ మక్నూన్, సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 418, మక్తబ దారుస్సలాం) (ఫ్రాంగ్ సీరత్, పేజి 64, జవార్ అకాడమీ, పబ్లికేషన్స్ కరాచి 2003)**


ప్రసిద్ధ దయార్ద్ర హృదయుడు హాతిమ్ తాయికి చెందిన ఈ తెగ నుండి పట్టుబడిన ఖైదీలలో హాతిమ్ తాయ్ కుమార్తె సఫానా కూడా ఉండిరి. అదీ అను హాతిమ్ తాయ్ కుమారుడు, ఆ తెగ నాయకుడు, పారిపోయి సిరియా వైపు వెళ్ళిపోయాడు. బందీలపై అబూ ఖతాదాను, పశువులపై అబ్దుల్లా బిన్ అతీఖ్‌ను పర్యవేక్షకులుగా నియమించారు. రసూలుల్లాహ్ (స) కోసం ఖుమ్స్ (అనగా ఐదవ వంతు) తీసివేసిన తరువాత, మిగిలిన యుద్ధపు సొమ్మును పంపిణీ చేశారు. అయితే, హాతిమ్ కుమార్తె సఫానాను పంపిణీ చేయకుండా, ఆమెను ఖైదీగా మదీనాకు తీసుకు వచ్చారు.హాతిమ్ తాయ్ కుమార్తె సఫానాను, మిగతా ఖైదీలతో పాటు, మస్జిద్ నబవీ ద్వారం పక్కన ఉన్న ఒక గుడారంలో ఉంచారు. సఫానా చాలా ధైర్యవంతురాలు, తెలివైన స్త్రీ.పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమె గుడారం పక్క నుండి వెళుతున్నప్పుడు, ఆమె గౌరవంగా లేచి నిలబడి, ఓ దైవ ప్రవక్త! నా తండ్రి చనిపోయారు, సంరక్షకుడిగా ఉండాల్సిన నా సోదరుడు పారిపోయాడు. దయచేసినా పై ఉపకారం చేయండి. అల్లాహ్ మీకు మేలు చేస్తాడు" అని విన్నవించింది. మహా ప్రవక్త (స) "నీ సంరక్షకుడు ఎవరు?" అని అడిగారు. ఆమె "అదీ బిన్ హాతిమ్ తాయు అని చెప్పింది. ప్రవక్త (స) "అల్లాహ్, అతని ప్రవక్త నుండి దూరం పారిపోయిన ఆ వ్యక్తియేనా?" అని అన్నారు. ఈ మాట అని ప్రవక్త (స) అక్కడి నుండి వెళ్ళి పోయారు. తరువాత రోజు, ప్రవక్త (స) అక్కడి నుండి వెళుతున్నప్పుడు, సఫానా మళ్లీ నిన్న చెప్పిన మాటనే పునరావృతం చేసింది. ప్రవక్త (స) కూడా నిన్న చెప్పిన సమాధానమే ఇచ్చి వెళ్ళిపోయారు, దానితో ఆమె నిరాశచెందింది. మూడవ రోజు, రసూలుల్లాహ్ (స) ఆమె గుడారం పక్క నుండి వెళుతున్నప్పుడు, ప్రవక్త (స) వెనుక నడుస్తున్న హజ్రత్ అలీ (ర.అ) మళ్లీ లేచి తన విన్నపాన్ని తెలియ జేయమని ఆమెకు సంజ్ఞ చేశారు. ఆమె వెంటనే గౌరవంగా లేచి నిలబడి, తన అభ్యర్థనను ప్రవక్త (స) ముందు మళ్లీ ఉంచింది.అప్పుడు ప్రవక్త (స), "నేను నీ అభ్యర్థనను అంగీకరించాను, నువ్వు ఇప్పుడు స్వతంత్రురాలివి. అయితే, ఇక్కడి నుండి వెళ్లడంలో తొందరపడకు. ఒక విశ్వసనీయ వ్యక్తి దొరికినప్పుడు, నిన్ను నీ సోదరుడి దగ్గరకు సిరియాకు పంపుతాము" అని అన్నారు. ఒక కథనం ప్రకారం, ఆమె రసూలుల్లాహ్ (స)ను తనపై ఉపకారం చేయమని వేడుకుంది. ప్రవక్త (స) ఆమెకు ఉపకారం చేసి, విడిచి పెట్టారు. దీని ఫలితంగా ఆమె ముస్లిం అయ్యింది. మరొక కథనం ప్రకారం, స్వాతంత్ర్యం పొందిన వెంటనే ఆమె ముస్లిం అయ్యింది. కొన్ని రోజుల తర్వాత, సిరియాకు వెళ్లడానికి ఉద్దేశించిన బనూ ఖుజాఆ తెగకు చెందిన కొంత మంది మదీనాకు వచ్చారు. సఫానాకు ఈ విషయం తెలియగానే, ఆమె ప్రవక్త (స) సేవలో హాజరై, వారిపై తనకు నమ్మకం ఉందని, కాబట్టి వారి వెంట సిరియాకు వెళ్లడానికి తనకు అనుమతి ఇవ్వాలని విన్నవించింది. మహా ప్రవక్త (స) ఆమెకు అనుమతి ఇచ్చి, ఆమెకు దుస్తులు, ప్రయాణానికి అవసరమైన వాహనం, ప్రయాణ ఖర్చులు కూడా సమకూర్చారు.అక్కడి నుండి బయలుదేరి, ఆమె సిరియాలో ఉన్న తన సోదరుడు అదీ వద్దకు చేరుకుంది.

ఆమె సిరియా చేరుకుని, తన సోదరుడిన్ని కలుసుకున్నప్పుడు, "నీ భార్యా పిల్లలను తీసుకుని పారిపోయావు, కానీ నీ సోదరిని, నీ గౌరవాన్ని అక్కడే వదిలేసి వచ్చావు" అని అతన్ని నిందించింది. ఇది విని ఆ సోదరుడు క్షమాపణ చెప్పి, పశ్చాత్తాప పడ్డాడు. కొద్దిసేపటి తరువాత, అదీ తన సోదరిని, "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి నీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగాడు. మహా ప్రవక్త (స) నైతిక విలువలు చూసి ముస్లిం అయిన సఫానా, "అల్లాహ్ మీద ప్రమాణం, వీలైనంత త్వరగా మీరు ఆయన వద్దకు వెళ్లాలని నా అభిప్రాయం. ఒకవేళ ఆయన నిజంగా ప్రవక్త అయితే, త్వరగా ఆయన వద్దకు వెళ్ళిన వారే విజయం సాధిస్తారు. ఒకవేళ ఆయన రాజు అయితే, మీ గౌరవానికి, హెూదాకు ఎలాంటి నష్టం జరగదు" అని చెప్పింది.అదీ "ఈ అభిప్రాయం చాలా మంచిది" అని అన్నాడు. వెంటనే అతను సిద్ధమై మదీనాకు చేరుకున్నాడు. మహా ప్రవక్త (స) మస్జిద్‌లో కూర్చుని ఉన్నారు. అదీ తనను తాను పరిచయం చేసుకోగా, ప్రవక్త (స) అతనిని వెంటబెట్టుకుని తమ ఇంటి వైపు బయలుదేరారు. దారిలో, ఒక వృద్ధురాలు మాట్లాడటానికి లేదా ప్రశ్న అడగడానికి ప్రవక్త (స)ను ఆపింది. ఆ వృద్ధురాలితో మాట్లాడటానికి ప్రవక్త (స) చాలా సమయం ఆగారు. ఇదంతా చూసిన అదీ తన మనసులో, "ఒక వృద్ధురాలు ఆపితే ఆగిపోయే ఈ వ్యక్తి రాజు అయి ఉండడు" అని అనుకున్నాడు. ఇంటికి చేరుకున్న తరువాత, ప్రవక్త (స) ఖర్జూర ఆకులతో నిండిన తోలు చాపను కూర్చోవడానికి అతని ముందు ఉంచగా, అదీ, "మీరు దానిపై కూర్చోండి" అని విన్నవించాడు. కానీ దైవ ప్రవక్త (స) "లేదు, మీరు దీనిపై కూర్చోండి" అని అన్నారు. ప్రవక్త (స) కింద నేలపై కూర్చున్నారు. దీనిని చూసి అదీ తన మనసులో మళ్లీ, "అల్లాహ్ మీద ప్రమాణం, ఈ వ్యక్తి రాజు అయి ఉండడు" అని అనుకున్నాడు. పవిత్ర ప్రవక్త (స) అతనితో సంభాషణను ప్రారంభించారు. ప్రవక్త (స) అతని మతం మరియు వ్యక్తిగత విషయాల గురించి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆ విషయాలలో కొన్ని అదీకి మాత్రమే తెలిసినవి కూడా ఉన్నాయి. దీనితో అదీకి, ఈయన నిజంగా అల్లాహ్ ప్రవక్త అని నమ్మకం కలిగింది, "మీరు రహస్య విషయాలను కూడా తెలుసుకున్నారు కాబట్టి, మీరు నిజంగా అల్లాహ్ ప్రవక్త అని నేను నమ్ముతున్నాను" అని విన్నవించాడు.

హజ్రత్ అద్దీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ఇట్లు గలదు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఓ అద్దీ! ఇస్లాంను స్వీకరించండి, మీరు సురక్షితంగా ఉంటారు." నేను ఇప్పటికే ఒక ధర్మాన్ని అనుసరిస్తున్నానని నేను అన్నాను. మహా ప్రవక్త (స), "నీ ధర్మం గురించి నీ కంటే నాకు బాగా తెలుసు" అని అన్నారు. నేను, "నా ధర్మం గురించి మీకు నాకంటే ఎక్కువ ఎలా తెలుసు?" అని అడిగాను. దైవ ప్రవక్త (స), "అవును, నీ ధర్మం గురించి నాకు నీకంటే ఎక్కువ తెలుసు" అన్నారు.అప్పుడు ప్రవక్త (స) ఇలా అడిగారు: "నువ్వు రఖూసీ అనగా క్రైస్తవం మరియు సాబియీన్ల మధ్య ఉన్న మతంను అనుసరించడం లేదా?" నేను "ఎందుకు కాదు (అవును)" అని అన్నాను. మహా ప్రవక్త (స), "నువ్వు నీ తెగకు నాయకుడివి కాదా?" అని అడిగారు. నేను "అవును" అని అన్నాను.దైవ ప్రవక్త (స), "నాయకుడిగా, నీవు యుద్ధపు సొమ్ములో నుండి నాలుగవ వంతు తీసుకోవడం లేదా?" అని అడిగారు. నేను "అవును, తీసుకుంటాను" అని అన్నాను. వారు (స), "ఈ విధంగా నువ్వు తీసుకోవడం నీ ధర్మంలో కూడా నీకు అనుమతించ బడలేదు" అని అన్నారు. అప్పుడు నాకు పశ్చాత్తాపం మరియు సిగ్గు కలిగింది.అప్పుడు వారు (స) ఇలా అన్నారు: "ఓ అద్దీ! బహుశా ముస్లింల పేదరికం ఈ ధర్మంలో చేరడానికి నిన్ను ఆపుతుందేమో. దేవుడి ప్రమాణం! త్వరలోనే ధనం ఇంతగా పంపిణీ చేయ బడుతుంది, దానిని స్వీకరించేవాడే దొరకడు. బహుశా, వారిశత్రువుల సంఖ్య అధికంగా ఉండటం కూడా ఈ ధర్మంలో చేరడానికి నిన్ను ఆపుతుందేమో.దేవుడి ప్రమాణం! త్వరలోనే ఒక స్త్రీఒంటెపై ఒక్కతే 'హీరా' నుండి బయలుదేరి, ఈ కఅబా గృహాన్ని దర్శిస్తుంది అప్పుడు ఆమెకు ఎలాంటి భయం ఉండదు. బహుశా, ఈ ధర్మంలో చేరడానికి అధికారం, పాలన ఇతరుల చేతుల్లో ఉండటం కూడా నిన్ను ఆపుతుందేమో. దేవుడి ప్రమాణం! నువ్వు త్వరలోనే బాబిలోనియా ప్రాంతంలోని తెల్లటి భవనాల గురించి వింటావు, అవి వారి కోసం తెరవబడతాయి, కిస్రా (పర్షియా రాజు) ఖజానాలు తెరవబడతాయి." ఈ మాటను మహా ప్రవక్త (స)మూడు సార్లు పునరుద్ఘాటించారు.

అద్దీ (ర.అ) ఇలా చెప్పారు: "దైవ ప్రవక్త (స) మంచి ప్రవర్తన, ఈ ప్రవచనాలన్నిటిని చూసి నేను ముస్లిం అయ్యాను." హజ్రత్ అద్దీ (ర.అ) తన ఇస్లాం స్వీకారం గురించి స్వయంగా వివరిస్తూ, "నేను ప్రయాణీకురాలైన స్త్రీని ఒక్కర్తినే 'హీరా' నుండి బయలుదేరి, అనుచరులు లేకుండా కఅబా చుట్టూ ప్రదక్షిణ చేయడానికి రావడం చూశాను, కిస్రా విజయం సాధించిన సైన్యంలో నేను కూడా స్వయంగా ఉన్నాను" అని కూడా చెప్పేవారు. ఇస్లాం స్వీకరించిన తరువాత, హజ్రత్ అద్దీ (ర.అ) ఇస్లామీ ఆదేశాలను చాలా శ్రద్ధతో పాటించేవారు. నమాజ్ కోసం ఎల్లప్పుడూ వుజుతో ఉండేవారు, నమాజ్ చదవడానికి చాలా ఆత్రుతగా, సిద్ధంగా ఉండేవారు. మహా ప్రవక్త (స) చెప్పిన "ఒక స్త్రీ ఒక్కతే వచ్చింది" అనే విషయం,

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 22 - JAN 2026, Issue No - 4.

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

హజ్ యాత్రకు మహ్రమ్ (భర్త లేదా దగ్గరి బంధువు) ఉండాలనే షరతు ఆ పరిస్థితుల్లో అవసరం లేదని, లేదా తరువాత మారిన పరిస్థితులలో విధించిన షరతు అని సూచిస్తుంది. ఈ ప్రశ్నకు నేను చాలాసార్లు సమాధానం ఇచ్చాను, కానీ ఈ సంఘటన కూడా దానికి మద్దతు ఇస్తుంది. హజ్రత్ అలీ (ర.అ) ఈ దండయాత్ర జరిగిన కొంతకాలం తర్వాత, తయ్యీ తెగకు చెందిన ప్రతినిధి బృందం పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై, ఇస్లాంను స్వీకరించింది.

(السیرۃ النبویۃ لابنِ ھشّام صفحہ 853-854 امر عدی بن حاتم، دارالکتب العلمیۃ بیروت 2001ء)(السیرۃ الحلبیۃ جلد 3 صفحہ 288 دارالکتب العلمیۃ 2002ء) (صحیح بخاری کِتَابُ الْمَنَاقِبِ بَابُ عَلَامَاتِ النُّبُوَّةِ فِي الْإِسْلَامِ حدیث 3595) (غزوہ تبوک از باشمیل صفحہ 46-47 نفیس اکیڈمی، کراچی) (مصنف ابن ابی شیبہ مترجم جلد 11 صفحہ 239-240 مکتبہ رحمانیہ) (تاریخ الطبری جلد 2 صفحہ 187-188 دارالکتب العلمیۃ 1987ء)

(دائرہ معارف سیرت محمد رسول اللہ ﷺ جلد 9 صفحہ 442 بزم اقبال، لاہور)

ఇలాగే హజ్రత్ ఉక్కాష బిన్ మిహ్సన్ దండ యాత్ర గురించి కూడా ప్రస్తావన లభిస్తుంది, ఇది జినాబ్ వైపు జరిగింది. ఈ దండ యాత్ర హిజ్రీ తొమ్మిదవ సంవత్సరం రబీఉస్సానీ మాసంలో జరిగింది.హజ్రత్ ఉక్కాష ఈ దండయాత్ర పవిత్ర మదీనాకు ఉత్తరాన, అజ్రా మరియు బలీ తెగలలో, జినాబ్ చుట్టు పక్కల నివసించే వారిపై జరిగింది. కొన్ని కథనాలలో ఈ ప్రాంతం పేరు జబాబ్ అని కూడా చెప్పబడింది.

(سبل الھدیٰ والرشاد جلد 6 صفحہ 220 دار الکتب العلمیۃ 1993ء)(الطبقات الکبریٰ لابن سعد جلد 2 صفحہ 124 دار الکتب العلمیۃ بیروت، لبنان 1990ء)(شرح العلامۃ الزرقانی علی المواھب اللدنیہ جلد 4 صفحہ 50 دار الکتب العلمیۃ 1996ء)

(فرہنگ سیرت صفحہ 197 زوار اکیڈمی پبلیکیشنز کراچی 2003ء)

ఈ దండయాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు ఎక్కువగా చెప్పబడలేదు. ఈ సరయ్యా జరిగింది అనే ప్రస్తావన మాత్రమే ఉంది.

**(సీరతున్నబవియ్యతు అహ్మద్ బిన్ జైనీ దహ్లాన్ సంపుటి 2, పేజి 123, దారుల్ అహ్యా అత్తారసుల్ అరబీ బీరూట్)**

ఇప్పుడు నేను గజ్వా ఎ తబూకు గురించిన కొన్ని ప్రారంభ విషయాలను వివరించును. ఇది హిజ్రీ 9వ సంవత్సరం రజబ్ మాసంలో సరియగు క్రీ.శ. 630 సెప్టెంబర్ లో జరిగింది.గజ్వా ఎ తాయిఫ్ తరువాత, హిజ్రీ 9వ సంవత్సరం రజబ్ మాసంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ గజ్వా కోసం బయలుదేరారు. ఇది దైవ ప్రవక్త (స) పవిత్ర జీవితంలో జరిగినచివరి గజ్వాఅనగా యుద్ధం. తబూక్ మదీనా నుండి సుమారు 685 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), పేజి 842, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ)**

తబూక్ అనే నీటి చెలిమవద్ద బస చేయడం వల్ల ఈ యుద్ధాన్ని గజ్వా ఎ తబూక్ అని అంటారు. దైవ ప్రవక్త (స) తబూక్ దగ్గరకు చేరుకున్నప్పుడు, ప్రయాణంలో పాల్గొన్న వారితో ఇలా అన్నారు: ఇన్నకుం సతాతూన ఘదన్ ఇన్షా అల్లాహు అయిన తబూక "మీరు రేపు, ఇన్షా అల్లాహ్, తబూక్ చెలిమ వద్దకు చేరుకుంటారు."

**(సహీ ముస్లిం కితాబుల్ ఫజాయిల్, బాబ్ ఫీ మోఅజిజతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం కథనం 706, (5947) దారుల్ మాఅరిఫ్)**

పవిత్ర ఖురాన్‌లో గజ్వా ఎ తబూక్ సాఅ'తుల్ ఉస్ర (కష్టాల ఘడియ) అనే పేరుతో ప్రస్తావించబడింది. అందుకే ఈ యుద్ధాన్ని గజ్వతుల్ ఉస్ర అని కూడా అంటారు. (అత్తౌబ:117)

**(సహీ బుఖారి, అనువాదం సంపుటి 9, పేజి 300, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వయే తబూక్, వహియ ఘజ్వతుల్ ఉసర్, అనుబంధం) (షరహ అల్లామా జర్కాని, అలల్ మవాహిబ్, లిద్దునియా, సంపుటి 4, పేజి 66, సుమ్మ ఘజ్వతు తబూక్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1996)**

ఎందుకంటే, ముస్లింలకు ఇందులో ఎక్కువ ఇబ్బందులు, కష్టాలు ఎదురయ్యాయి, ఉదాహరణకు: తీవ్రమైన వేడి, సుదూర ప్రయాణం, సవారీల కొరత, మార్గంలో తీవ్ర నీటి కొరత. సైన్యాన్ని సిద్ధం చేయడానికి ఖర్చులకు కూడా చాలా కొరత ఎదురైంది. ఈ కష్టాలన్నింటి కారణంగా దీనిని జైషుల్ ఉస్రా అనగా కష్టం, బాధతో కూడిన సైన్యం అని కూడా అంటారు.

**(సహీ బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వయే తబూక్, హదీస్ 4415) (లూలూఉన్ మక్నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 445, మక్తబ దారుల్ ఇస్లాం)**

ఈ యుద్ధాన్ని గజ్వతుల్ ఫాజిహా అని కూడా అంటారు. అరబీలో 'ఫజాహత్త' అంటే బయటపెట్టడం లేదా రహస్యాన్ని భేదించడం. ఈ యుద్ధం కారణంగా చాలా మంది కపటుల నిజ స్వరూపం బయట పడింది, ఇది వారిని మరింత అవమానానికి, పరువు నష్టానికి గురి చేసింది, అందుకే దీనికి ఆ పేరు వచ్చింది.

**(సీరతుల్ హలబియ్యా, సంపుటి 3, పేజి 183, ఘజ్వాయే తబూక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2002) (దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 454, బజమే ఇక్బాల్ లాహోర్)**

గజ్వా ఎ తబూక్‌కు దారితీసిన కారణాలు, అంశాలు, నేపథ్యం ఇట్లు గలదు. వాస్తవానికి, మదీనా ప్రజలకు ఎల్లప్పుడూ బయటి శక్తుల నుండి, ముఖ్యంగా రోమన్ల మద్దతు ఉన్న బనూ ఘస్సానా దాడుల నుండి ప్రమాదం ఉండేది. రోమన్లు, ఘస్సానీయులు ఏదేని యుద్ధానికి సన్నాహాలు చేస్తున్నట్లు కూడా సమాచారం అందుతుండెను. ఘస్సానీల దాడి ప్రమాదం, భయం గురించి హజ్రత్ ఉమర్ (ర.అ) స్వయంగా ఇలా పేర్కొన్నారు: "మాకు ఘస్సానీల దాడి భయం ఎప్పుడూ ఉండేది," అంటే 'ఇప్పుడే దాడి జరుగుతుందేమో, ఇప్పుడే జరుగుతుందేమో' అనే భయం నిరంతరం ఉండేది.

**(సీరతుల్ హలబియ్యా, సంపుటి 3, పేజి 357, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2002)(సహీ బుఖారి, కితాబుల్ తఫ్సీరుల్ హదీస్ 4913, అనువాదం సంపుటి 12, పేజి 266)**

తబూక్ యుద్ధానికి తక్షణ కారణంఒక కథనంలో ఈ విధంగా ఉంది: ఒక వ్యాపారుల బృందం సిరియా నుండి ఆలివ్ తైలం తీసుకుని మదీనాకు వచ్చింది. వారు ముస్లింలకు చెప్పిన దాని ప్రకారం. రోమన్లు సిరియాలో చాలా పెద్ద సైన్యాన్ని సమీకరించారు. హెర్క్యులస్ (హర్ఖల్) ఆ సైనికులకు, వారి మిత్రులకు ఒక సంవత్సరం ఖర్చు (వేతనం) ఇచ్చాడు. వారికి లఖం, జుజామ్, ఆమిలా, ఘస్సాన్ మరియు ఇతర క్రైస్తవ తెగలు సహాయంగా కలిశాయి. వారి ముందు దళాలు (హరావల్ దస్తా) ఇప్పటికే బల్ఖా వరకు చేరుకున్నాయి. (బల్ఖా అనేది సిరియా దేశంలోని ఒక ప్రాంతం, ఇది డమాస్కస్ మరియు అల్-ఖురా లోయ మధ్య ఉంది.)

**(ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పేజి 579-580, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరతున్నబి (స) డాక్టర్ అలీ ముహమ్మద్ సలాబీ, పేజి 528, మక్తబ దారుస్సలాం)(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 433, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)**

తబూక్ యుద్ధం జరగడానికి గల రెండవ కారణం కూడా ఒక కథనంలో ప్రస్తావించబడింది. అది ఏమిటంటే:అరబ్‌లోని క్రైస్తవులు రోమన్ చక్రవర్తి అయిన హెర్క్యులస్ కు ఇలా లేఖ రాశారు: "ప్రవక్తనని చెప్పుకున్న వ్యక్తి (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) నాశనమయ్యాడు. నఊజుబిల్లాహ్, అతని అనుచరులను కరువు పీడిస్తుంది, వారి పశువులు కూడా నాశనమయ్యాయి. వారిపై దాడి చేసి, క్రైస్తవత్వాన్ని స్థాపించడానికి చాలా అనుకూలమైన సమయం ఇదే." దీని ఫలితంగా, హెర్క్యులస్ తన సైనిక జనరల్‌ను 40,000 సైన్యంతో పంపాడు. ఈ జనరల్ పేరు ఖబాజ్ లేదా జనాద్. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ సైన్యం గురించి సమాచారం అందినప్పుడు, ప్రవక్త (స) కూడా సైన్యాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు.

**(షరహ అల్లామా జర్కాని, అలల్ మవాహిబ్, లిల్ దునియా, సంపుటి 4, పేజి 68, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996) (సీరతుల్ హలబియ్యా సంపుటి 3, పేజి 183, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2002) (లూలూఉన్ మక్నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 9, పేజి 447-448, మక్తబ దారుస్సలాం)**

ఈ యుద్ధానికి ప్రాథమిక కారణం ఇదే అని తెలుస్తోంది. మక్కా విజయం తరువాత, హునైన్ యుద్ధంలో అత్యంత శక్తివంతమైన బనూ హవాజిన్ తెగకు ఘోర పరాజయం కలిగిన తరువాత, ముస్లింలు అరబ్ చుట్టూ ఉన్న అన్ని తెగలపై ఆధిపత్యాన్ని సాధించారు.దీనిని చూసిన యూదులు, క్రైస్తవులు, కపటులు మరోసారి ఒకచోట చేరి, తమ సర్వ ప్రయత్నాలు విఫలమవడంతో, ఆనాటి సూపర్ పవర్ అయిన రోమన్ చక్రవర్తితో సహాయం కోరాలని నిర్ణయించుకున్నారు. దీని కోసం వారు చాలా పెద్ద, ప్రమాదకరమైన ప్రణాళికను రచించారు.

ఒకవైపు: వారు రోమన్ చక్రవర్తిని సంప్రదించి, ముస్లింలను నిర్మూలించడానికి తన సైన్యాన్ని పంపమని ఒప్పించారు. మరోవైపు: దాంభికులు మదీనాలో ఇప్పటికే పుకార్లు వ్యాప్తి చేయడం ప్రారంభించారు: "రోమన్ చక్రవర్తి తన సైన్యాన్ని పంపుతున్నాడు, అది మదీనాలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సహా అందరినీ నాశనం చేస్తుంది." ఈ విధంగా, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా సైన్యంతో పోరాడటానికి మదీనా నుండి సిరియా వైపు బయలుదేరాలని దాంభికులు, ఇతర శత్రువులు కోరుకున్నారు. అప్పుడు, ప్రయాణ కష్టాల వల్ల లేదా రోమన్ చక్రవర్తి సైన్యంతో పోరాడటం వల్ల, (7వ పేజిలో )

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz